ప్రజాశక్తి

బుధవారం 8 నవంబర్ 2023

8 పేజీలు



విశాఖపట్నం



అనకాపల్లి

ఉక్కు పోరాటం @ 1000 రోజులు

◆ నేడు విద్యాసంస్థల బంద్
◆ కూర్మన్నపాలెం కూడలిలో మహాదీక్ష - జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద సభ
◆ మద్దతు తెలిపిన వామపక్షాలు, ప్రజా సంఘాలు, ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక

ప్రజాశక్తి - ఉక్కునగరం, కలెక్టరేట్

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెం కూడలిలో తలపెట్టిన రిలే దీక్షలు బుధవారానికి వెయ్యి రోజులకు చేరుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో ప్లాంట్ పరిరక్షణ డిమాండ్‌తో విద్యార్థి, యువజన సంఘాలు విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చాయి. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కూర్మన్నపాలెం కూడలి వద్ద మహా దీక్ష చేపట్టనుంది. వామపక్షాలు, విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యాన బుధవారం ఉదయం 10 గంటలకు ద్వారకా బస్ కాంప్లెక్స్ చెంత మానవహారం, ఆ తరువాత జివిఎంసి గాంధీ విగ్రహం వరకూ ప్రదర్శన, అనంతరం సభ నిర్వహించనున్నారు. ఆయా కార్యక్రమాలకు సిపిఎం, సిపిఐ, ఇతర వామపక్ష పార్టీలు, సిఐటియు, ఎఐటియుసి, ఇతర కార్మిక సంఘాలు మద్దతు తెలిపాయి. బంద్‌ను జయప్రదం చేయాలని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ మంగళవారం ఓ ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



స్టీల్‌ప్లాంట్ మెయిన్ గేటు వద్ద నినాదాలు చేస్తున్న ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు

ఉక్కు మెయిన్ గేటు వద్ద మానవహారం

కూర్మన్నపాలెం కూడలి వద్ద తలపెట్టిన దీక్షలు మంగళవారానికి 999వ రోజుకు చేరుకున్నాయి. స్టీల్‌ప్లాంట్ మెయిన్ గేటు వద్ద ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ ఛైర్మన్ డి.ఆదినారాయణ, కో - కన్వీనర్లు జె.అయోధ్యరామ్, నీరుకొండ రామచంద్రరావు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు కర్మాగారాన్ని నూటికి నూరు శాతం అమ్మే ప్రతిపాదనను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్లాంట్ ప్రజల సంపదని, దీన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడం దారుణమని అన్నారు. ఉక్కు దీక్షలు బుధవారానికి వెయ్యి మిగతా 2లో..



కొవ్వాడలో ఎండిన వరిపొలం

ఎండిన వరి

◆ పశుగ్రాసానికీ పనికిరాని వైనం ◆ ఆర్థిక ఇబ్బందుల్లో రైతులు

ప్రజాశక్తి - పద్మనాభం : విశాఖ జిల్లా పద్మనాభం మండలంలోని పెంట, కొవ్వాడ, గంధవరం, చిన్నాపురం, ఐనాడ, కోరాడ గ్రామాల్లో ఈ ఏడాది ఖరీఫ్‌లో వేసిన వరి పంట పూర్తిగా ఎండిపోయింది. పశు గ్రాసానికి కూడా పనికి రాని విధంగా మారింది. వరి పంట పొట్ట దశకు వచ్చిన సమయానికి పూర్తిగా వర్షాలు లేకపోవడంతో నీరు అందక పూర్తిగా ఎండిపోయింది. రైతులు ఎకరానికి ట్రాక్టర్‌తో దమ్ముకు రూ.4 వేలు, ఒక డిఎపి బస్తాకు రూ.1400, యూరియా బస్తాకు రూ.300, పొటాష్ 20 కేజీలకు రూ.600 ఖర్చు పెట్టి వరి నాట్లు వేశారు. అదికాకుండా వరినాట్లు వేసేందుకు ఎకరానికి రూ.4 వేలు, గట్లులకు పార పనులకు, ఆకు తీయడానికి మరో రూ.4 వేలు ఖర్చు చేశారు. నాట్లు వేసిన 25 రోజులకు ఒక యూరియా బస్తాను రూ.300కు కొని వేశారు. తర్వాత అగ్గితెగులు, దోమకాటు, సుడిదోమ తదితర తెగుళ్ల ఆశించడంతో నివారణకు మూడు నుంచి ఐదు సార్లు మందులు పిచికారీ చేశారు. ఒక సారి మందు పిచికారీ చేయడానికి సుమారుగా రూ.2 వేలు నుంచి రూ.2500 ఖర్చు అయింది. ఇంత ఖర్చు పెట్టాక మిగతా 2లో..

హెటిరో యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

▶ వార్త 8లో..


ప్రజా రక్షణ భేరి సభను విజయవంతం చేయండి

▶ వార్త 3లో..

ఓట్ల తొలగింపులో జాగురూకత అవసరం

▶ వార్త 8లో..

వార్త 3లో..



అనకాపల్లిలో చెక్కు అందజేస్తున్న కలెక్టర్ రవిపట్టన్ శెట్టి, ప్రభుత్వ విప్ ధర్మశ్రీ

రైతు భరోసా పంపిణీ

విశాఖలో రూ.11.82 కోట్లు, అనకాపల్లిలో రూ.109.77 కోట్లు జమ

పలు రైళ్లు రద్దు, దారి మళ్లింపు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : దక్షిణ మధ్య రైల్వేలోని విజయవాడ డివిజన్‌లో భద్రతా పనుల కారణంగా పలు రైళ్లు రద్దయ్యాయి. మరికొన్ని దారి మళ్లించబడ్డాయి. 17267 కాకినాడ - విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్, 17268 విశాఖపట్నం - కాకినాడ ఎక్స్‌ప్రెస్, 07466 రాజమండ్రి - విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్, 07467 విశాఖపట్నం - రాజమండ్రి ఎక్స్‌ప్రెస్, 17219 మచిలీపట్నం - విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్, 17220 విశాఖపట్నం - మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్, 17243 గుంటూరు - రాయగడ ఎక్స్‌ప్రెస్, 17239 గుంటూరు - విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్‌లను నవంబర్ 13 నుంచి 19 వరకూ రద్దు చేశారు. 17244 రాయగడ - గుంటూరు ఎక్స్‌ప్రెస్, 17240 విశాఖపట్నం - గుంటూరు ఎక్స్‌ప్రెస్ రైళ్లను నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు, 22701 విశాఖపట్నం - విజయవాడ ఉదయ్ ఎక్స్‌ప్రెస్, 22702 విజయవాడ - విశాఖపట్నం ఉదయ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను నవంబర్ 13, 14, 15, 17, 18 తేదీల్లో రద్దు చేశారు. 22643 మిగతా 2లో..



సిఐటియు విశాఖ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న నర్సింగరావు

కార్మిక పక్షపాతి రమేష్

వర్ధంతి సభల్లో వక్తలు

వార్త 5లో..

మొదటి పేజీ తరువాయి..

ఉక్కు పోరాటం @ 1000 రోజులు

రోజులకు చేరుకుంటున్న నేపథ్యంలో కూర్మన్నపాలెం కూడలిలో మహా దీక్ష చేపట్టనున్నామన్నారు. దీనిలో వేలాదిగా ఉక్కు కుటుంబాలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నేతలు కెఎస్ఎన్.రావు, యు.రామస్వామి, బిఎమ్‌కె.నాయక్, జె.రామ కృష్ణ, వైటి.దాస్, దొమ్మేటి అప్పారావు, సన్యాసిరావు, బొడ్డు పైడిరాజు, విల్లా రామ్మోహన్ కుమార్, కామేశ్వరరావు, వై.మస్తానప్ప, కె.పరంధామయ్య పాల్గొన్నారు.

ఎండిన వరి

చివరల్లో వర్షాలు లేక పంటలు పూర్తిగా ఎండిపోయాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇంటిలో ఉన్న బంగారం తాకట్టు పెట్టి, క్రాప్ లోన్లు వాడి మదుపులు పెట్టి వరినాట్లు వేశామని, ఇప్పుడు పూర్తిగా ఎండిపోవడంతో తీవ్రంగా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఆర్‌బికెల ద్వారా పంటల గ్యారెంటీ ఇస్తూ పంట నమోదు చేపట్టినప్పటికీ ఎండిన పంటలను గుర్తించే నాథుడే కరువయ్యాడని వాపోతున్నారు. ప్రభుత్వ ప్రచారాలు నీటి మూటలుగానే మిగులుతున్నాయని చెబుతున్నారు. పంట పండితే ఏడాది పాటు తినడానికి ఇబ్బందులు ఉండవని, పంటపోవడంతో ఏంచేయాలో తెలీక దిక్కుతోచని స్థితిలో ఉన్నామని ఆవేదన చెందుతున్నారు. తమ ప్రాంతాన్ని కరువు మండలంగా ప్రకటించి ఆదుకోవాలని కోరుతున్నారు.

పలు రైళ్లు రద్దు, దారి మళ్లింపు

ఎర్నాకులం - పాట్నా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ నవంబర్ 13వ తేదీన, 12509 ఎస్ఎంవి బెంగళూరు - గౌహతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ నవంబర్ 15, 17న, 11019 సిఎస్‌టి ముంబయి - భువనేశ్వర్ కోణార్క్ ఎక్స్‌ప్రెస్ నవంబర్ 13, 15, 17, 18 తేదీల్లో సాధారణ మార్గం ఏలూరు, తాడేపల్లి గూడెం మీదుగా కాకుండా మళ్లించిన మార్గమైన విజయవాడ, గుడివాడ, భీమవరం టౌన్, నిడదవోలు జంక్షన్ మీదుగా ప్రయాణిస్తాయి. ప్రజలు ఈ మార్పులను గమనించి తదనుగుణంగా వ్యవహరించాలని రైల్వే శాఖ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎకె.త్రిపాఠి అభ్యర్థించారు.

వాల్తేర్ డివిజన్‌లో డ్రైవ్ ఫర్ ఫైర్ సేఫ్టీ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : దీపావళి సమీపిస్తున్నందున రైళ్లలో పలు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. డ్రైవ్ ఫర్ ఫైర్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా క్రాకర్స్‌ను తీసుకెళ్లకుండా ఉండేందుకు వాల్తేరు డివిజన్‌లో ప్రత్యేక స్క్వాడ్‌లను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం రైల్వే స్టేషన్ల పరిధిలో రైల్వే అధికారులు, సివిల్ డిఫెన్స్ వాలంటీర్లు, ఆర్‌పిఎఫ్ బలగాలు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. వీటిలో పాల్గొన్న డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరభ్ ప్రసాద్ విశాఖ రైల్వే స్టేషన్‌లో మీడియాతో మాట్లాడుతూ రైళ్లలో టపాసులు తీసుకెళ్లవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



తనిఖీలు నిర్వహిస్తున్న సిబ్బంది

లాభాల బాటలో బిఒఐ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : బ్యాంక్ ఆఫ్ ఇండియా నికర లాభం రూ.1,458 కోట్లుగా ఉన్నట్టు ఆ బ్యాంకు విశాఖపట్నం అధికారులు ఓ ప్రకటనలో మంగళవారం వెల్లడించారు. ఈ సంవత్సరానికి 52 శాతం పెరుగుదల నమోదైనట్టు తెలిపారు. త్రైమాసికాల ఫలితాలను వివరించారు.

మాక్సివిజన్‌లో ఉత్తమ సేవలు

ఎంవిపి.కాలనీ : మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ నేత్ర వైద్యశాలల్లో ఉత్తమ సేవలు అందిస్తున్నామని, తమ సంస్థ దిగ్గజ ఇండియన్ క్రికెటర్ మహేంద్ర సింగ్ ధోనీని బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రకటించిందని ఆ సంస్థ హెడ్ డాక్టర్ జిఎస్‌కె.వేలు తెలిపారు. ద్వారకానగర్‌లోని మాక్సివిజన్ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిజాయితీతో విశ్వసించదగ్గ సేవలు అందిస్తున్నామన్నారు. అంధత్వ నివారణలో తమవంతు పాత్ర పోషిస్తున్నట్టు తెలిపారు.

దేశ సమగ్రతకు దిక్సూచి యూత్ హాస్టల్

ప్రజాశక్తి - కలెక్టరేట్ : భిన్నత్వంలో ఏకత్వ భావన కల్పించడంలో యూత్ హాస్టల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (వైహెచ్ఎఐ) ముందంజలో ఉందని ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు, బీహార్ రాష్ట్ర గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ అన్నారు. దేశం నలుమూలలా విభిన్న సాహస క్రీడలు నిర్వహిస్తూ ప్రజలందరినీ ఒక తాటిపై తీసుకురావడంలో వైహెచ్ఎఐ ముఖ్య భూమిక పోషిస్తోందని తెలిపారు. యూత్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్లాటినం జూబ్లీ వేడుకలను మంగళవారం దసపల్లా హోటల్‌లో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో మనం ఒక భాగం అనే విషయాన్ని యువత మర్చిపోరాదన్నారు. ఉత్తమ వ్యక్తిత్వం ఉన్నప్పుడే మంచి ఫలితం సాధించగలమన్నారు. పాఠశాలలో చదువుకు నేటప్పుడు భారతదేశం నా మాతృభూమి భారతీయులందరూ నా సహోదరులు అంటూ ప్రతిజ్ఞ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. భారతదేశం ప్రజలందరికీ తల్లి వంటిదని తెలిపారు. వైహెచ్ఎఐ నేషనల్ చైర్మన్ ఎస్.వెంకట్ నారాయణన్ యూత్ హాస్టల్ కార్యకలాపాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సభకు వివరించారు. వైస్ చైర్మన్, రాష్ట్ర శాఖ చైర్మన్ సిహెచ్.రవిపాల్, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సోమరాజు, పూర్వ చైర్మన్ డి.ఉమామహేశ్వరరావు అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్‌కు రవి పాల్ బొబ్బిలి వీణ బహూకరించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ, జాతీయ ప్రతినిధులు హాజరయ్యారు.



మాట్లాడుతున్న బీహార్ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్

ఓట్ల తొలగింపులో జాగురూకత అవసరం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా డూప్లికేట్ ఓట్లను తొలగించే క్రమంలో జాగురూకత వహించాలని, ఒకటికి రెండు సార్లు పరిశీలించుకోవాలని విశాఖ జాయింట్ కలెక్టర్ కెఎస్.విశ్వనాథన్ సూచించారు. ఒకే డోర్ నెంబర్‌లో అధిక ఓట్లు ఉన్నా, ఒకరి పేరు మీద రెండు ఓట్లు ఉన్నా బిఎల్‌ఒలు స్వయంగా ఆయా ఇళ్లకు వెళ్లి పరిశీలించాలన్నారు. విశాఖ ఉత్తర, దక్షిణ నియోజకవర్గాల పరిధిలోని ఇఆర్‌ఒలు, ఎఇఆర్‌ఒలు, బిఎల్‌ఒలు, సూపర్ వైజర్లతో స్థానిక విఎంఆర్‌డిఎ చిల్డ్రన్స్ ఎరీనాలో ఆయన మంగళవారం ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలింగ్ స్టేషన్ల ప్రకారం వివరాలు అడిగి తెలుసుకున్నారు. పలు అంశాలపై ఆరా తీశారు. ఓటర్ల జాబితా సవరణలో, డూప్లికేట్ ఓట్ల తొలగింపులో అనుసరించాల్సిన నియమ నిబంధనల గురించి వివరించారు.

ఎన్నికల కమిషన్ నియమావళిని అందరూ అనుసరించాలన్నారు. సమావేశంలో డిఆర్‌ఒ కె.మోహన్ కుమార్, ప్రత్యేక ఉప కలెక్టర్లు ,తహశీల్దార్లు, బిఎల్‌ఒలు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

బిసి ద్రోహి జగన్ : టిడిపి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బిసి ద్రోహి అని టిడిపి బిసి సెల్ విభాగం నాయకులు ఆరోపించారు. మంగళవారం సాయంత్రం టిడిపి కార్యాలయంలో జరిగిన ఆ పార్టీ బిసి నాయకుల రౌండ్ టేబుల్ సమావేశానికి టిడిపి బిసి సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి అధ్యక్షత వహించారు. పార్టీ విశాఖ పార్లమెంటు నియోజకవర్గం అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగ జగదీశ్వరరావు, ఎమ్మెల్యే గణబాబు, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యన్నారాయణ, భీమిలి నియోజకవర్గ ఇంఛార్జి కోరాడ రాజబాబు, దక్షిణ నియోజకవర్గ ఇంఛార్జి గండి బాబ్జీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ బిసి ద్రోహాన్ని ఎదుర్కోవడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. నాలుగున్నర సంవత్సరాలుగా జగన్ పాలనలో బడుగు, బలహీన వర్గాలు ఘోరాతిఘోరంగా అణిచివేయబడ్డాయన్నారు. కార్యక్రమంలో పలు నియోజకవర్గాల పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

స్పా సెంటర్లలో తనిఖీలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖ నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఎసిపిలు, సిటీ టాస్క్‌ఫోర్స్, సిటీ స్పెషల్ బ్రాంచి బృందాల ఆధ్వర్యంలో నగరంలోని పలు స్పా సెంటర్లపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. రామా టాకీస్, మూడో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి, వాల్తేరు ప్రాంతాల్లోని 21 స్పా సెంటర్లపై ఈ దాడులు జరిగాయి. పలుచోట్ల క్రాస్ మసాజ్‌లు నిర్వహిస్తున్నట్టు గుర్తించి వారిపై కేసులు నమోదు చేశారు.

మందు గుండు సామగ్రి తయారీ కేంద్రంపై దాడులు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : మంగళవారం టాస్క్‌ఫోర్స్ సిబ్బంది నిర్వహించిన దాడుల్లో భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలోని అమనాం గ్రామంలో అక్రమంగా మందు గుండు తయారు చేస్తున్నట్టు గుర్తించారు. దీనికి సంబంధించి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 18 కిలోల మందు గుండు తయారీ పౌడర్, 650 జువ్వలను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి చర్యల నిమిత్తం భీమిలి పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్టు సిటీ టాస్క్‌ఫోర్స్ ఎసిపి ఎ.త్రినాధుడు తెలిపారు.

BEFORE THE HONOURABLE RECOVERY OFFICER: DEBTS RECOVERY TRIBUNAL: AT VISAKHAPATNAM
I.A.758/2023 IN S.A.224/2023

Between:
Panchadarla Aruna Jyothi and others ...Applicants
And:
DCB Bank Limited, represented by its Authorized Officer and others ...Respondents

NOTICE

To
Respondent No.5:
Gavireddy Nagamani,
W/o. Late Narasimha Murthy,
D.No.5-1-3/2, Lakshmidevipeta,
Anakapalle Mandal and District

The public notice is hereby informed that the above applicants filed the above I.A.758/2023 IN S.A.224/2023 on the file of the Honourable Debts Recovery of Tribunal, Visakhapatnam and the matter is stands posted to **13-12-2023** for your notice. If you have any objection you may attend either personally or through an Advocate before the above said court at about **10-30 A.M.** on the above mentioned date, failing which the matter will be decided exparte in your absence

D.S.K.BAPUJI
Advocate,
Visakhapatnam
Cell:8639977334

CPC or 22 రూ॥లు ప్రకారం నోటీస్
మహారాజశ్రీ చోడవరం IX Addl. District and Sessions Judge కోర్టులో
I.A. 58/2022 O.S.361/2008

బిట్వీన్:
బండి ప్రసూన ... పిటిషనరు
అండ్:
నగిశెట్టి బంగారునాయుడు వగైరాలు ... రెస్పాండెంట్లు

To:
R-7: విరోతి శివ, తండ్రి లేటు సత్యారావు
R-8: విరోతి నాగరాజు,
తండ్రి లేటు సత్యారావు,
జ్న 2రు సా॥ రైవాడ గ్రామం,
దేవరాపల్లి మండలం.

అనువారులకు తెలియజేయునది ఏమనగా పై నెంబరులో చనిపోయిన 2వ ప్రతివాద్కి మీరు వారసులు గాను, 7 అండ్ 8 ప్రతివాద్లుగాను చేర్పించకొరి పై నెంబరు పిటిషనరు, పై నెంబరు దావాలో పిటిషను దాఖలు చేసియున్నారు. అందు విషయమై మీకు ఎటువంటి ఆక్షేపణలు వున్నచో పై కోర్టు వారి ఎదుట **తే: 21-11-2023దీని ఉదయం 10-30ని॥** కోర్టు వారి ఎదుట హాజరుయి మీకు గల ఆక్షేపణలు తెలియపర్చువలెను. లేనిచో మీపరోక్షమందు తీర్మాణించడమగును.

బి.వి.బి.జగన్నాధరావు
చోడవరం పిటిషనరు తరపు అడ్వకేటు,
తే:07-11-23 చోడవరం

మహారాజశ్రీ గౌరవనీయులైన 13వ అదనపు జిల్లా జడ్జి కమ్ మోటార్ ఆక్సిడెంట్ ట్రిబ్యూనల్, గాజువాక
O.S. No. 15 / 2020

బిట్వీన్:
కొల్లూరు రత్తయ్య ... వాది
అండ్:
పల్లి వరహాలమ్మ & ఇతరులు ... ప్రతివాది

ఐదొవ ప్రతివాదికి నోటీసు

డి-5: కొరుపోలు సత్యారావు,
తండ్రి రామి అప్పన్న (లేటు),
డో.నెం.7-16-99, పల్లావారివీధి,
పాతగాజువాక, విశాఖపట్నం-26.

యిందుమూలంగా మీకు తెలియజేయునది ఏమనగా పై కేసులో 5వ ప్రతివాది అయినా మీ హాజరు నిమిత్తం **తేది: 08-12-2023** వాయిదా వేసినారు. కావున యీ ప్రకటన నోటీసుగా భావించి పై తేదిన పై కోర్టు వారి ఎదుట **ఉదయం గం. 10-30 ని॥లకు** స్వయంగా గానీ, ప్లీడరు ద్వారా గాని హాజరై వాదన చేసుకోవలెను. లేనిచో పై కేసులో మీకు వాదన లేదని భావించి మీ పరోక్షమున తీర్మానించబడమగును.

(బై ఆర్డర్)
కె.వి.స్వామి
అడ్వకేట్, డో.నెం. 26-46-2/1,
చైతన్యనగర్, పాతగాజువాక,
విశాఖపట్నం-26. సెల్: 9948295935

మహారాజశ్రీ గౌరవనీయులైన 13వ అదనపు జిల్లా జడ్జి కమ్ మోటార్ ఆక్సిడెంట్ ట్రిబ్యూనల్, గాజువాక
O.S. 15 / 2020 I.A. 384 / 2020

బిట్వీన్:
కొల్లూరు రత్తయ్య ... వాది
అండ్:
పల్లి వరహాలమ్మ & ఇతరులు ... ప్రతివాది

ఐదొవ ప్రతివాదికి నోటీసు

ఆర్-5: కొరుపోలు సత్యారావు,
తండ్రి రామి అప్పన్న (లేటు),
డో.నెం.7-16-99, పల్లావారివీధి,
పాతగాజువాక, విశాఖపట్నం-26.

యిందుమూలంగా మీకు తెలియజేయునది ఏమనగా పై కేసులో 5వ ప్రతివాది అయినా మీ హాజరు నిమిత్తం **తేది: 08-12-2023** వాయిదా వేసినారు. కావున యీ ప్రకటన నోటీసుగా భావించి పై తేదిన పై కోర్టు వారి ఎదుట **ఉదయం గం. 10-30 ని॥లకు** స్వయంగా గానీ, ప్లీడరు ద్వారా గాని హాజరై వాదన చేసుకోవలెను. లేనిచో పై కేసులో మీకు వాదన లేదని భావించి మీ పరోక్షమున తీర్మానించబడమగును.

(బై ఆర్డర్)
కె.వి.స్వామి
అడ్వకేట్, డో.నెం. 26-46-2/1,
చైతన్యనగర్, పాతగాజువాక,
విశాఖపట్నం-26. సెల్: 9948295935

THE COURT OF HON'BLE XXIV ADDI CHIEF JUDGE, CITI CIVIL COURT AT :: HYDERABAB
O.P.NO. 2001 OF 2021

BETWEEN:
M.Kumari and Others. **...Petitioner**
AND
Aripaka Lakshmi and Others. **...Respondent.**

To,
1. Chatti Srinivas Rao,Occ:Owner of Crime Vehicle,R/o.H.No.Jan - 65, Duddupalem, Vishakapatnam, (A.P.) **...R2.**

Please Take Notice that the above OP is filed against you and others for grant of Compensassion the Hon'ble court posted above case on **17 -11-2023** at **10.30** am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF COURT)
M/s.Ravi Krishna Kumar
Advocate
Malakpet,Hyderabad.

రైతు భరోసా పంపిణీ


ప్రజాశక్తి -యంత్రాంగం

రైతు భరోసా నిధులను విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో మంగళవారం పంపిణీచేశారు.

ఆనందపురం : ఆనందపురం మండలం బోని గ్రామంలో రైతు భరోసా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.11.82 కోట్లు చెక్కును రైతులకు జాయింట్ కలెక్టర్ కెఎస్.విశ్వనాథన్, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అందించారు. అనంతరం భీమిలి నియోజకవర్గంలోని ఉత్తమ రైతులను సన్మానించారు.

బోని గ్రామంలో రూ.17.50 లక్షలతో నిర్మించిన విలేజి క్లినిక్, రూ.21.85 లక్షల నిర్మించిన రైతు భరోసా కేంద్రాలను వారిరువురు ప్రారంభించారు. రైతు భరోసా కేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ భాస్కరరెడ్డి, వ్యవసాయశాఖాధికారులు, వైసిపి జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, విశాఖ అగ్రి ఎడ్వైజరీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పెదబాబు, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బోని అప్పలనాయుడు, బోని సర్పంచ్ బోని అప్పలకొండ, ఎంపిటిసి సభ్యులు బోని పార్వతి పాల్గొన్నారు.

విశాఖలో రూ.11.82 కోట్లు, అనకాపల్లి జిల్లాలో రూ.109.77 కోట్లు జమ



విశాఖ జిల్లాలో చెక్కును అందిస్తున్న జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్, ఎమ్మెల్యే ముత్తంశెట్టి

అనకాపల్లి జిల్లాలో రూ.109.77 కోట్లు జమ

అనకాపల్లి : అనకాపల్లి జిల్లాలో 2 లక్షల 65 వేల 778 మంది రైతు లబ్ధిదారులకు రూ.109.77 కోట్లు రైతు భరోసా జమ అయినట్లు జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. మంగళవారం స్థానిక వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆయన ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీతో కలిసి రైతులకు "రైతు భరోసా పిఎం కిసాన్" చెక్కును అందజేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి నగదు విడుదల కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి మోహన్‌రావు, బుచ్చయ్యపేట జెడ్‌పిటిసి దొండా రాంబాబు, డిసిఎంఎస్ ఛైర్మన్ పల్లా నర్సింగరావు, కశింకోట వైస్ ఎంపిపి పెంటకోట జ్యోతి, తుమ్మపాల సర్పంచ్ తట్టా పెంటయ్య నాయుడు పాల్గొన్నారు.



ఆరిలోవ సిఐటియు కార్యాలయం వద్ద పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజా రక్షణ భేరి సభను విజయవంతం చేయండి

ప్రజాశక్తి - ఆరిలోవ : విజయవాడలో ఈ నెల 15వ తేదీ నిర్వహించే ప్రజా రక్షణ భేరి భారీ బహిరంగ సభకు ప్రజానీకం పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని సిపిఎం నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆరిలోవ సిఐటియు కార్యాలయం వద్ద పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం ఆరిలోవ జోన్ కార్యదర్శి వి.నరేంద్రకుమార్ మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడి, రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి పాలనలో ఏ తరగతి ప్రజానీకానికి రక్షణ లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలను ఎజెండాగా తీసుకురావడం కోసం సిపిఎం ప్రజా రక్షణ భేరీ పేరుతో బస్సు యాత్ర చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిఐటియు నాయకులు పి.శంకరరావు, బి.సూర్యమణి, వై.అప్పారావు, కె.సత్యనారాయణ, అన్నపూర్ణ, మరిపి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

మాడుగుల: సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 15న విజయవాడలో నిర్వహించనున్న ప్రజా రక్షణ భేరి సభను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఇరట నరసింహమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు కె.భవాని కోరారు. మంగళవారం శంకరం పంచాయతీలో పోస్టర్ ఆవిష్కరించి, విస్తృతంగా ప్రచారం చేశారు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం తలపెట్టిన ప్రజారక్షణభేరి యాత్ర, సభలను జయప్రదం చేయడం ద్వారా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల కళ్లు తెరిపించాలన్నారు. కార్యక్రమంలో గెమ్మిల ఈశ్వరరావు, ఆగరి లక్ష్మీనారాయణ, మడగల శివకుమార్, లోత ఈశ్వరరావు, ముర్ల సోములు, అగరి పైడితల్లమ్మ, అగరి దేముడమ్మ లోత మహేశ్వరి పాల్గొన్నారు

అనంతుని పవిత్రోత్సవాలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి- పద్మనాభం : పద్మనాభంలో బుధవారం ప్రారంభమయ్యే అనంతపద్మనాభ స్వామి పవిత్రోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. భక్తుల సహకారంతో అన్ని ఏర్పాట్లుచేసినట్లు తెలిపారు.

నవోదయ 9, 11 ప్రవేశాల గడువు పొడిగింపు

ప్రజాశక్తి -పిఎం పాలెం : కొమ్మాది జవహర్ నవోదయ విద్యాలయలో 2024 -25 విద్యా సంవత్సరంలో 9, 11 తరగతులలో ప్రవేశాలకు దరఖాస్తు గడువును ఈ నెల 15వ తేదీ వరకు పొడిగించినట్లు ప్రిన్సిపల్ కె.సంజయ్ తెలిపారు. విశాఖ జిల్లాలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో ప్రస్తుత విద్యాసంవత్సరంలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు 9వ తరగతిలో ప్రవేశానికి, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు 11వ తరగతిలో మిగులు సీట్ల భర్తీకి నిర్వహించే ప్రవేశ పరీక్షలకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. www.navodaya.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించి అందుబాటులో ఉన్న లింకు ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇంతకు ముందు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల వివరాలు సరి చేసుకునేందుకు ఈ నెల 16, 17 తేదీలలో అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

ఘనంగా టూత్ బ్రషింగ్ డే

ప్రజాశక్తి- తగరపువలస : భీమిలి మండలం టి.నగరపాలెం పంచాయతీ టి.గొల్లలపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సంగివలస అనిల్ నీరుకొండ దంత వైద్య కళాశాల ఆధ్వర్యాన మంగళవారం టూత్ బ్రషింగ్ డే నిర్వహించారు. ఆరోగ్య పరంగా టూత్ బ్రషింగ్ ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు చేశారు. ఉచితంగా బ్రష్‌లు, పేస్టులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దంత వైద్యులు, వైద్య విద్యార్థులు శివకుమార్, స్వాతి, అవినాష్ వైద్య సేవలందించారు. వారిని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎల్.వంశీకృష్ణారెడ్డి అభినందించారు.

వైభవంగా పరదేశిమాంబ పండగ

ప్రజాశక్తి-పెందుర్తి: పెందుర్తి గ్రామదేవత పరదేశిమాంబ అమ్మవారి పండుగను వైభవంగా నిర్వహించారు. వేకువజాము నుంచే అమ్మవారికి పంచామృత అభిషేకాలు, విశేష కుంకుమార్చనలను అర్చకులు కొత్తపల్లి కేశవ, పవన్ శర్మ, ప్రహరాజు జగన్నాథశర్మ గార్లు నిర్వహించారు. భక్తుల అమ్మవారిని దర్శించుకుని పసుపు, కుంకుమలు సమర్పించుకున్నారు. ఆలయ ధర్మకర్త శరగడం చిన్న అప్పలనాయుడు మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. సాయంత్రం అమ్మవారి ఘటాలను ఊరేగించారు.

తాగునీటి బోర్లు ప్రారంభం


తాగునీటి బోరును ప్రారంభిస్తున్న మంగమ్మ

ప్రజాశక్తి -మధురవాడ : జివిఎంసి 7వ వార్డు పరిధిలోని పలు ప్రాంతాల్లో తాగు నీటి బోర్లను వార్డు కార్పొరేటర్ పిళ్ళా మంగమ్మ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంగమ్మ మాట్లాడుతూ, రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని ఈ బోర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా డాక్‌యార్డ్ స్వతంత్రనగర్ నివాసితులుకు నీరు సక్రమంగా రావడం లేదని కాలనీ వాసులు తమ దృష్టికి తీసుకురావడంతో ఆయా కాలనీల్లో బోర్లును ఏర్పాటుచేసినట్లు తెలిపారు. వార్డు పరిధిలో మరి కొన్ని చోట్ల తాగునీటి సమస్యలు ఉన్నాయని, జివిఎంసి కౌన్సిల్ కౌన్సిల్ సమావేశం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగ నిర్వాహక కార్యదర్శి పిళ్ళా వెంకటరావు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రెండు లారీలు ఢీ

ప్రజాశక్తి-పెందుర్తి : మండలంలోని పినగాడి సమీపంలో రెండు లారీలు ఢీకున్నాయి. స్థానికుల కథనం ప్రకారం... తెలంగాణకు చెందిన రెండు లారీలు ఒకటి పినగాడి నుంచి, మరొకటి సరిపల్లి వైపు నుంచి ఎదురెదురుగా వస్తున్నాయి. పినగాడి బ్రిడ్జి కింద రెండూ ఒక్కదానికొకటి ఢీకున్నాయి. ఇద్దరు డ్రైవర్లకు స్వల్ప గాయాలయ్యాయి. 108 ద్వారా వారిని కెజిహెచ్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి-సీతమ్మధార : నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఒకరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీనికి సంబంధించి పోలీసుల కథనం ప్రకారం... కేరళ రాష్ట్రానికి చెందిన అబ్దుల్లా (40) అరకు నుంచి కేరళ రాష్ట్రానికి గంజాయిని తరలిస్తుండగా నాలుగో పట్టణ పోలీసులు రైల్వే స్టేషన్ డిఎల్‌ఒ జంక్షన్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. రెండు కిలోల గంజాయి, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. సిఐ విజయ్‌కుమార్ ఆధ్వర్యాన ఎస్‌ఐ మోహనరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జూదరుల అరెస్టు

ప్రజాశక్తి -మధురవాడ : పోతిన మల్లయ్యపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్ట్ చేసినట్లు సిఐ వై.రామకృష్ణ తెలిపారు. మిథిలాపురి వుడాకాలనీలో పేకాట ఆడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు దాడి చేసి అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వారి నుంచి రూ.1,01,500, ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

బిజెపికి మద్దతెందుకో? : సిపిఐ

ప్రజాశక్తి -తగరపువలస : కేంద్రంలోని బిజెపికి రాష్ట్రంలోని వైసిపి, టిడిపి, జనసేన ఎందుకు మద్దతు తెలుపుతున్నాయో చెప్పాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు డిమాండ్‌చేశారు. రాష్ట్ర హక్కులు హరిస్తున్నందుకేనా మద్దతిస్తున్నారని ప్రశ్నించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విశాఖ ఉక్కు కర్మాగారం ప్రయివేటీకరణ చేస్తునందుకా, ప్రత్యేక హోదా, పోలవరం జాతీయ ప్రాజెక్టు, కడప ఉక్కు కర్మాగారం, రామాయపట్నం మేజర్ పోర్టు వంటి విభజన హామీల్లో ఏ ఒక్కటీ కేంద్రం అమలు చేయనందుకా మద్దతు ఇస్తున్నారని ప్రశ్నించారు. పార్టీ నాయకులు ఎన్.ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు కె.రాంబాబు, కొండపు ఈశ్వరరావు, టి.సోమరాజు, ఎం.అప్పలరాజు, దుంప శ్రీను తదితరులు పాల్గొన్నారు

ఓటరు జాబితాలో తప్పులను సరిచేయాలని వినతి

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి 11, 12 వార్డుల పరిధిలో ఓటరు జాబితాలో దొర్లిన తప్పులను సరిచేయాలని విశాఖ తూర్పు నియోజకవర్గం ఎన్నికల అధికారి యామినికి కోరుతూ ఆ వార్డుల టిడిపి నాయకులు మంగళవారం జోన్ - 3 కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. టిడిపి నాయకులు ఒమ్మి అప్పలరాజు, గాడి సత్యం, ఒమ్మి పోలారావు, ముగడ రాజారావు, మూది అప్పారావు, ఏడువాక సన్యాసిరావు తదితరులు వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

సీతమ్మధార రైతుబజార్‌లో స్టాళ్లు కొరత

ఇబ్బందులు పడుతున్న రైతులు

ప్రజాశక్తి-సీతమ్మధార : ఏళ్లు గడుస్తున్నా సీతమ్మధార రైతు బజార్లో సమస్యలు మాత్రం తీరటం లేదు. విశాఖపట్నంలో రెండవ పెద్ద రైతు బజార్ సీతమ్మధారలో ఉంది. ఈ రైతు బజార్‌ను ఆనుకొని హెచ్‌బి.కాలనీ, సీతమ్మధార, సీతంపేట, నక్కవానిపాలెం, పిఎన్‌టి.కాలనీ, బాలయ్య శాస్త్రి లే-అవుట్, చైతన్య నగర్ తదితర ప్రాంతాలు ఉన్నాయి. దీంతో ఈ రైతు బజారుకు వినియోగదారుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. రైతు బజార్‌లో 153 స్టాళ్లు మాత్రమే ఉన్నాయి. రైతులు 300 ఉంది ఉన్నారు. దీంతో వారికి స్టాళ్లు సరిపోవడం లేదు. ఉదయం పూట 80 నుంచి 100 స్టాళ్లు, సాయంత్రం పూట 50 నుంచి 40 స్టాళ్లు రైతులకు కేటాయిస్తున్నారు. మిగిలిన రైతులు స్టాళ్లు లేక తెచ్చిన కూరగాయలు, పండ్లను నేల మీదే అమ్మకాలు చేవడుతున్నారు. రైతు బజార్‌లో రైతులకు కేటాయించాల్సిన స్టాళ్లలో ప్రయివేట్ వారికి ప్రాధాన్యత ఇవ్వడంతో రైతులకు కొరత ఏర్పడుతోంది. 50 స్టాళ్లను ప్రయివేటు వారికి కేటాయిస్తున్నారు. స్టాళ్లు లేక రైతులు తెచ్చుకున్న కూరగాయలు నేల మీదే ఎండకు ఎండిపోతూ, వానకు తడుస్తూ పాడైపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఈ సమస్యను గతంలో ఉన్న ఎమ్మెల్యేల దృష్టికి రైతులు తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన గత ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు రైతు బజార్‌ను పరిశీలించి అదనంగా రెండు అంతస్తులు నిర్మాణానికి ప్రపోజల్ పెట్టారు. ఆ ఫైల్ ఇప్పటికీ కదల్లేదు. ప్రయివేటు వారికి కేటాయించిన స్టాళ్లకు రూ.3,600, రూ.9 వేలు, రూ.10 వేలు, రూ.15 వేలు, రూ.25 వేలు చొప్పున వసూలు చేస్తున్నారు. ప్రయివేటు స్టాళ్ల నుంచి సుమారు రూ.5.80 లక్షలు ఆదాయం వస్తుంది. దీనికి తోడు రైతుల నుంచి కూడా నెలవారి డబ్బులు తీసుకుంటారు. రైతు బజార్‌లో కూరగాయలను నిలవలేక పాడైపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఎవరికైనా చెబితే ఏ చర్యలు తీసుకుంటారోనని భయపడుతూ మిన్నకుంటున్నారు.

పార్కింగ్ సమస్య

రైతు బజార్‌కు వచ్చే వినియోగదారులు తమ వాహనాలను పార్కింగ్ చేసుకునే అవకాశం లేదు. రోడ్డు మీదే పార్కింగ్ చేసి రైతు బజార్లో కూరగాయలకు వెళ్తారు. దీంతో రోడ్డుపై ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. పండగ సమయాల్లో ఈ సమస్య మరింత తీవ్రమవుతోంది. పాదచారులు రోడ్డు దాటాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది.

ఇప్పటికైనా రైతులకు సరిపడా స్టాళ్లను కేటాయించాలని, స్టోరేజీ ఏర్పాట్లు ఉండేలా మార్కెటింగ్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని, రెండంతస్తుల అదనపు భవనాన్ని నిర్మించాలని రైతులు కోరుతున్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

స్టాళ్ల సమస్యపై రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ కొండబాబును వివరణ కోరగా కొంతమంది రైతులకు స్టాళ్లు లేక నేల మీదే వ్యాపారం చేస్తున్న మాట వాస్తవమేనని చెప్పారు. స్టాళ్ల కొరతను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.



నేలపై విక్రయాలు జరుపుతున్న రైతులు

ఉక్కు ప్రయివేటీకరణ ఆపండి

ప్రజాశక్తి -గాజువాక: ఉక్కు కర్మాగారం ప్రయివేటీకరణ ప్రయత్నాలను కేంద్రప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఐ డిమాండ్ చేసింది. గాజువాక నియోజకవర్గ సిపిఐ నేతల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి కసిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రాణ త్యాగాలతో ఏర్పాటైన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం కారు చౌకగా తన సన్నిహితులకు కట్టబెట్టేందుకు ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. ఉక్కు కర్మాగారం ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కార్మికవర్గం బుధవారం చేపట్టే వెయ్యి రోజుల దీక్షకు సిపిఐ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు జి.ఆనంద్, పి.దుర్గారావు, జె.రామకృష్ణ, తాండ్ర కనకరాజు, కె.అచ్యుతరావు, పల్లెటి పోలయ్య, కె.పోతన్న, అప్పారి విష్ణుమూర్తి, సోమేష్, మాధవరావు పాల్గొన్నారు.

శ్రీరాంనగర్‌లో ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి -గోపాలపట్నం: జివిఎంసి 92వ వార్డు పరిధి గోపాలపట్నం శ్రీరామ్‌నగర్‌లో ఎన్‌టిఆర్ సేవా సమితి, ఎవిఎన్ఎస్ మూర్తి ట్రస్ట్, గీతం కాలేజీ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్యం అందించాలనే ఉద్దేశంతో, గీతం కళాశాల సౌజన్యంతో ఈ శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 92వ వార్డు టిడిపి అధ్యక్షుడు మూర్తి పట్నాయక్, నాయకులు నరిపిన్ని సత్తిరాజు, బొడ్డేటి విజయ్, దాడి రమేష్‌నాయుడు, బాబీ, కనక కుమార్, అల్లం రమేష్, కొళ్లి అప్పారావు, అలజంగి శ్రీను, రొక్కం కొండలరావు, సంద్రని శ్రీను, ఈశ్వరరావు పాల్గొన్నారు.

సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలి

ప్రజాశక్తి-పెందుర్తి : ప్రభుత్వం చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలని ఉత్తరాంధ్ర వైసిపి కో-ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి పేర్కొన్నారు. జివిఎంసి 95వ వార్డు పరిధి చీమలాపల్లి సమీపంలోని మీనాక్షి కన్వెన్షన్ హాల్‌లో సామాజిక సాధికార బస్సుయాత్రపై సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 95శాతం పూర్తి చేసామని తెలిపారు. వాలంటీర్ల ద్వారా నేరుగా సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్న ఘనత వైసిపి ప్రభుత్వానిదని చెప్పారు. జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ సిఎం చేసే బాధ్యత అందరిపైనా ఉందన్నారు. బస్సుయాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అదీప్‌రాజ్, నాయకులు పాల్గొన్నారు.

25వ వార్డులో గడపగడపకు...

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 25వ వార్డు పరిధి మధురానగర్, శాంతిపురం ప్రాంతాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు, వార్డు కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజల సమస్యలనడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కెకె.రాజు మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో కొండవాలు, మురికివాడ ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నుంచి ఆ ప్రాంత ప్రజలకు విశిష్టమైన సేవలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కార్పొరేటర్ కె.అనిల్‌కుమార్‌రాజు, నూకరాజు, రాయుడు శ్రీను, బోగవల్లి గోవింద్, సారిపిల్లి సంతోష్, హరికృష్ణ, అశోక్, అప్పన్న, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిపై అకృత్యానికి పాల్పడ్డ యువకునికి జైలు

ప్రజాశక్తి-విశాఖ లీగల్ : మూడేళ్ల చిన్నారిపై అకృత్యానికి పాల్పడిన యువకునికి 20 ఏళ్లు జైలు శిక్ష, రూ.5 వేలు జరిమానా విధిస్తూ నగరంలోని పోక్సో నేరాల ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి నందిని మంగళవారం తీర్పు చెప్పారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా ఏడాది పాటు సాధారణ జైలు శిక్ష అనుభవించాలని న్యాయమూర్తి తమ తీర్పులో పేర్కొన్నారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ కరణం కృష్ణ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి... నిందితుడు శరగడం సాయి (27) మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధి శ్రీహరిపురం సమీపంలోని బర్మా కాలనీలో ఉంటున్నాడు. షాపులో ప్రయివేటుగా ఉద్యోగం చేస్తున్నాడు. 2021 అక్టోబరు 24వ తేదీ సాయంత్రం రెండు గంటల సమయంలో తన ఇంటి పక్కనే ఉన్న మూడేళ్ల చిన్నారిని ఇంటికి తీసుకెళ్లాడు. ఆమెకు చాక్లెట్లు ఇస్తానని చెప్పి అతి క్రూరంగా ప్రవర్తించాడు. బాలిక అందించిన సమాచారం మేరకు మల్కాపురం పోలీసులకు తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేసిన పోలీసులు నిందితునిపై 376, పోక్సో చట్టం సెక్షన్ 5 ఎం కింద కేసు నమోదు చేసి నేరాభియోగా పత్రాన్ని దాఖలు చేశారు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి పైవిధంగా తీర్పునిచ్చారు. బాధిత బాలికకు ప్రభుత్వం తరపున రూ.5 లక్షలు ఇవ్వాలని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు.

శాస్త్రీయ దృక్పథం అవసరం



వేదికపై మాట్లాడుతున్న జన విజ్ఞాన వేదిక నాయకులు

ప్రజాశక్తి -యంత్రాంగం

గోపాలపట్నం : సమాజంలో శాస్త్రీయ దృక్పథం అవసరమని విశాఖ జిల్లా జన విజ్ఞాన వేదిక కార్యదర్శి కె.శేషగిరిరావు అన్నారు. గోపాలపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆల్ ఇండియా పీపుల్స్ నెట్‌వర్క్, భారత విజ్ఞాన పరిషత్ సంయుక్తంగా శాస్త్రీయ దృక్పథ ప్రచారాన్ని వివిధ కళల రూపాలు, జన విజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ ప్రోత్సాహక పరీక్షల ద్వారా చేయాలని నిర్ణయించారని తెలిపారు. ఇందులో భాగంగా గోపాలపట్నం జిల్లా పరిషత్ హైస్కూల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.ఎస్తేర్ హెప్సిబా ఆధ్వర్యాన కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. అభ్యుదయ భావాలతో శాస్త్రీయ దృక్పథం ఉన్న నోబుల్ లారెట్స్, సర్ సి.వి.రామన్, మేడం క్యూరీ జయంతిని పురస్కరించుకొని మంగళవారం నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు సైన్స్ ప్రమోటింగ్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. సైన్స్ ఫెయిర్ సెక్యులరిజం, సైన్స్ ఫర్ డెమోక్రసీ అన్న నినాదాలతో ఈ కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. మత, కుల రహిత, స్త్రీ పురుషుల తారతమ్యాలు లేని సమాజ స్థాపనే క్యాంపెయిన్ ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక ఉపాధ్యక్షులు ఎం.శ్రీకాంత్, సూర్రెడ్డి బాబూరావు, పి.రాధారాణి, ఎస్‌వి.రమణ, ఉపాధ్యాయులు కె.ప్రసాదు, ఎం.రమణబాబు, తదితరులు పాల్గొన్నారు.

శాస్త్ర విజ్ఞానం మనిషి జీవితంలో భాగం

గాజువాక : శాస్త్ర విజ్ఞానం మనిషి జీవితంలో భాగమని జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ఎస్‌వికె.పరశురామ్ అన్నారు. ఆల్ ఇండియా పీపుల్ సైన్స్ నెట్‌వర్క్ ఆధ్వర్యాన హైస్కూల్లో మంగళవారం శాస్త్ర విజ్ఞాన ప్రచార కార్యక్రమం నిర్వహించారు. శాస్త్రవిజ్ఞాన అభివృద్ధికి మేరీ క్యూరీ చేసిన కృషిని వివరించారు. ఈ సందర్భంగా వివిధ శాస్త్రవేత్తలతో ముద్రించిన పోస్టర్‌ను విద్యార్థుల మధ్య ఆవిష్కరించారు.

ట్రాఫిక్‌పై అవగాహన

ప్రజాశక్తి-పెందుర్తి : జివిఎంసి 96వ వార్డు పరిధి ప్రశాంత్‌నగర్‌లోని శ్రీప్రకాష్ పాఠశాలలో విద్యార్థులకు ట్రాఫిక్‌పై పోలీసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ అశోక్‌కుమార్ మాట్లాడుతూ, విద్యార్థి దశనుంచే ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకోవాలని సూచించారు. రెడ్, గ్రీన్, ఆరెంజ్ గుర్తుల ప్రాముఖ్యతను వివరించారు. ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ ఎంవివి తదితరులు

రియల్ ఎస్టేట్‌లో విశాఖకు ఉజ్వల భవిష్యత్తు

ప్రజాశక్తి-మాధవధార : రియల్ ఎస్టేట్ రంగంలో విశాఖకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎంపీ ఎంవివి.సత్యనారాయణ పేర్కొన్నారు. ఆర్ అండ్ బి సమీపంలోని ఫెయిర్ ఫీల్డ్ మేరియట్ హోటల్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పరిపాలన రాజధాని అవుతున్నందున విశాఖకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. నెడ్ క్యాప్ ఛైర్మన్ కెకె.రాజు, స్మార్ట్ సిటీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ జి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ఈ ఎక్స్‌పో గేమ్ ఛేంజర్ అవుతుందన్నారు. క్రెడాయ్ ఛైర్మన్ బయాన శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఈ నెల 23 నుంచి 25వ తేదీ వరకు ఎంవిపి కాలనీ బీచ్ రోడ్ గాదిరాజు ప్యాలెస్‌లో క్రెడాయ్ తొమ్మిదవ ప్రాపర్టీ ఎక్స్‌పో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రియల్ ఎస్టేట్ సంస్థలకు వేదికగా క్రెడాయ్ నిలుస్తుందన్నారు. ఈ సమావేశంలో సంస్థ ఛైర్మన్ కెఎస్ఆర్‌కె.రాజు, వైస్ ప్రెసిడెంట్స్ వి.ధర్మేందర్, సిహెచ్.గోవిందరాజు, ప్రధాన కార్యదర్శులు వి.శ్రీను, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శిశు సంరక్షణ దినోత్సవం

ప్రజాశక్తి-సీతమ్మధార : డిఎం అండ్ హెచ్‌ఒ కార్యాలయంలో శిశు సంరక్షణ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా సీనియర్ సివిల్ జడ్జి వెంకట శేషమ్మ అధ్యక్షతన డిఎం అండ్ హెచ్‌ఒ డాక్టర్ పి.జగదీశ్వరరావు సమక్షంలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రుల గైనకాలజిస్టులు, చిన్న పిల్లల వైద్యులకు శిశు సంరక్షణ దినోత్సవ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎం అండ్ హెచ్‌ఒ జగదీశ్వరరావు మాట్లాడుతూ, నవజాత శిశువులో రోగ నిరోధక శక్తిని పెంపొందించటానికి, శిశు మరణాల రేటు తగ్గించటానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో అవగాహన కల్పించటమే ఈ సమావేశ ఉద్దేశం అని తెలిపారు. కెజిహెచ్ చిన్న పిల్లల వైద్యులు ఎంఎస్.రాజు మాట్లాడుతూ, బిడ్డ పుట్టిన వెంటనే తల్లి ముర్రు పాలు తాగించాలని చెప్పారు. తెలియచేశారు. కెజిహెచ్ గైనకాలజిస్ట్ డాక్టర్ షర్మిల మాట్లాడుతూ, గర్భిణిగా ఉన్నప్పుడు బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిఎం అండ్ హెచ్‌ఒ జగదీశ్వరరావు

జిల్లా సీనియర్ సివిల్ జడ్జి వెంకటశేషమ్మ మాట్లాడుతూ, రోగుల రక్షణ చట్టాలు, కన్స్యూమర్ ప్రొటెక్షన్ చట్టం, లేబర్ రూమ్‌లో బయో మెడికల్ వేస్ట్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి.వెంకటేశ్వరి, డిఐఒ డాక్టర్ ఎస్.జీవనరాణి, డాక్టర్ బి.ఉమావతి, జిల్లా నోడల్ అధికారి బి.నాగేశ్వరరావు, డాక్టర్ పి.చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక పక్షపాతి రమేష్

వర్ధంతి సభల్లో వక్తలు



అనకాపల్లిలో నివాళ్లర్పిస్తున్న సిపిఎం, సిఐటియు నేతలు

సిఐటియు ఉమ్మడి విశాఖ జిల్లా పూర్వ కార్యదర్శి ఎస్.రమేష్ వర్ధంతి కార్యక్రమాలు విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో మంగళవారం జరిగాయి. రమేష్ చిత్రపటాలకు ఆయా చోట్ల నాయకులు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఆయన చేసిన కార్మిక పోరాటాలను స్మరించుకున్నారు.

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్

కార్మిక సమస్యలపై నిరంతరం కృషి చేసి తన జీవితాన్నే అంకితం చేసిన కార్మిక పక్షపాతి ఎస్.రమేష్ అని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు కొనియాడారు. సిఐటియు ఉమ్మడి విశాఖ జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి రమేష్ ఆరో వర్ధంతి సభ జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో మంగళవారం జరిగింది. సంఘం విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో నర్సింగరావు మాట్లాడుతూ నవంబర్ 7 రష్యా అక్టోబర్ విప్లవ దినమని, రష్యాలో కార్మిక రాజ్యం కోసం పోరాడి సాధించుకున్న రోజని అన్నారు. కమ్యూనిస్ట్ సమాజంలో అసమానతలు లేకుండా అందరికీ సమాన హక్కులు ఉంటాయన్నారు. పేదలకు భూమి పంపిణీ, శాశ్వత ఉపాధి, ప్రభుత్వరంగాన్ని స్థాపించడం, ఉచిత విద్య, వైద్యం అందుబాటులో ఉంచడం వంటివి కమ్యూనిస్టుల పాలనలో చూసి, అటువంటి సమాజం భారతదేశంలో రావాలని దృఢ సంకల్పంతో పనిచేసిన నాయకుడు రమేష్ అని తెలిపారు. పదేళ్ల వయస్సులో నాటకాలు వేసి ప్రజానాట్య మండలి ద్వారా అనేక ప్రజా కళలను ప్రదర్శించారన్నారు. తను చదువుకున్న కృష్ణా కాలేజీలో ఎస్ఎఫ్ఐని పెట్టి కాలేజ్ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారన్నారు. తరువాత చిట్టివలస జ్యూట్ మిల్లు, గంగవరం పోర్టు కార్మికులు, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. 2017లో కేన్సర్‌తో అకాల మరణం పొందారని తెలిపారు. నేడు బిజెపి, వైసిపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడమే ఆయనకిచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. అందుకు నవంబర్ 15న విజయవాడలో సిపిఎం చేపట్టే ప్రజా రక్షణ భేరి కార్యక్రమంలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారత్ సర్జికల్ రఘు, 78వ వార్డు సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు, నాయకులు జివిఎన్.చలపతి, వై.రాజు, ఎం.సుబ్బారావు, శాస్త్రి, బి.జగన్, యుఎస్ఎన్.రాజు, జి.పోలేశ్వరరావు, కెవిపి.చంద్రమౌళి, కె.కుమారి పాల్గొన్నారు.



చోడవరంలో..

అనకాపల్లి : సిఐటియు ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి, సిపిఎం నేత ఎస్.రమేష్ 6వ వర్ధంతి సందర్భంగా స్థానిక కార్మిక, కర్షక నిలయంలో మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. ముందుగా రమేష్ చిత్ర పటానికి సిపిఎం సీనియర్ నాయకులు ఎ.బాలకృష్ణ పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రమేష్ చిన్నతనం నుండే ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారని, విద్యార్థి, కార్మిక, ప్రజానాయకుడిగా అనేక పోరాటాల నిర్వహించాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు అర్.శంకరరావు, నాయకులు ఈశ్వరరావు, శివాజీ, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో.....

ఎస్.రమేష్ ఆరవ వర్ధంతి అనకాపల్లి పార్సిల్ కలాసీల సంఘం ఆధ్వర్యంలో జరిగింది. రమేష్ చిత్రపటానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి కోటేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కోటేశ్వరరావు మాట్లాడుతూ నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించడమే రమేష్‌కు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.శంకర్రావు, ముఠా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రెసిడెంట్ బాడీ రాజు, కె రాజు, సన్యాసిరావు పాల్గొన్నారు.

చోడవరం : స్థానిక ఎంఈఓ కార్యాలయం వద్ద ఎస్.రమేష్ చిత్ర పటానికి సిఐటియు జిల్లా కార్యదర్శి గూనూరు వరలక్ష్మి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు ఎస్.అమ్మాజీ, మణి, సత్యవతి, ఆర్.బుచ్చి రాజమ్మ, పార్వతి, హసీనా, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ప్రేమ చంద్రశేఖర్, నాయకులు ఆర్.దేముడునాయుడు, చంద్రరావు పాల్గొన్నారు.

కె.కోటపాడు : మండలంలోని చౌడువాడ పిహెచ్‌సి వద్ద ఆశా వర్కర్లు రమేష్ చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా కోశాధికారి గండి నాయనబాబు, ప్రజా సంఘాల మండల కన్వీనర్ ఎర్ర దేవుడు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పరవాడ : పరవాడ మండల కేంద్రంలో రమేష్ చిత్రపటానికి ఆశా వర్కర్లు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ రమేష్ మంచి పోరాట నాయకుడే కాకుండా మంచి కళాకారుడని, పరవాడ మండలం లంకెలపాలెంలో గంగిరెడ్ల కళాకారులను చైతన్యవంతం చేసి వారితో సంక్రాంతి సంబరాలు నిర్వహించారని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు అల్లు రాజు, వెన్నెల లక్ష్మి, సన్యాసమ్మ, అక్కులమ్మ, ఐద్వా నాయకులు పి.మాణిక్యం పాల్గొన్నారు.



అచ్యుతాపురంలో...

రాంబిల్లి : మండలంలో దిమిలి గ్రామంలో ఎస్.రమేష్ 6వ వర్ధంతి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు జి.దేముడు నాయుడు, ఆశా కార్యకర్తలు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు ఆర్.రమ్య, ఎ.రామలక్ష్మి, డి.ధనలక్ష్మి, టి.కనకమహాలక్ష్మి, వై.లక్ష్మి, పి.రామలక్ష్మి, ఎన్.చిట్టమ్మ పాల్గొన్నారు.

కశింకోట : ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కశింకోటలో ఎస్.రమేష్ చిత్ర పటానికి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు దాకరపు శ్రీనివాసరావు, ఐద్వా నాయకులు డిడి వరలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు తనూజా, ఎన్‌పిఆర్‌డి నాయకులు ఎస్‌కె.రెహమాన్, అశా కార్యకర్తలు పాల్గొన్నారు

సబ్బవరం : మండల కేంద్రంలో ఎస్.రమేష్ చిత్ర పటానికి ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభావతి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఉప్పాడ సత్యవతి, అంగన్వాడీ సంఘం నాయకులు వివి.రమణమ్మ, ఆశా కార్యకర్తల సంఘం నాయకులు భవాని, దేముడమ్మ పాల్గొన్నారు.

అచ్యుతాపురం : ఎస్.రమేష్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.రాము పిలుపునిచ్చారు. మండలంలోని అచ్చుతాపురం, హరిపాలెం గ్రామాల్లో రమేష్‌కు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె.సోమునాయుడు, జి .సత్తిబాబు, కె.సింహాద్రి ఐద్వా నాయకులు ఆర్.లక్ష్మి సరోజినీ, మంగమ్మ, సూరిలక్ష్మి, విజయ పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్ : మండలంలోని వేములపూడి గ్రామంలో మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక నేత ఎస్.రమేష్ 6వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా కమిటీ సభ్యులు కె.ప్రసన్న, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి జి.గీతాకృష్ణ, ఆశా పిహెచ్‌సి అమ్మాజీలు రమేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా కె.ప్రసన్న మాట్లాడుతూ రమేష్ జీవితమంతా ప్రజల కోసం పోరాడారన్నారు.



నర్సీపట్నంలో...



జాతీయ జెండా పోల్ ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న దృశ్యం

నేషనల్ ఫ్లాగ్ పోల్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- అనకాపల్లి : అనకాపల్లి బైపాస్ వై జంక్షన్ వద్ద ఎన్టిపిసి సిఎస్ఆర్ నిధులు రూ.6.50 లక్షల రూపాయలతో నిర్మించిన నేషనల్ ఫ్లాగ్ పోల్‌ను మంగళవారం రాష్ట్ర ఐటీ మంత్రి అమర్నాథ్, ఎంపీ సత్యవతి, జిల్లా కలెక్టర్ రవి పఠాన్ శెట్టి, జిల్లా ఎస్పీ కెవి.మురళీకృష్ణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ ఈ నేషనల్ ఫ్లాగ్‌ను అనకాపల్లి బై జంక్షన్ లో ఆవిష్కరించడం ఎంతో ఆనందదాయకమన్నారు. కార్యక్రమంలో ఏపీఐడబ్ల్యూఎస్ ఛైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, వైసీపీ లీగల్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కె.విష్ణు మూర్తి, ఎంపీపీ గొర్లి సూరిబాబు, వైసీపీ పట్టణ అధ్యక్షులు జానకి రామరాజు, ఎస్.రమణ అప్పారావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు డి.పరమేశ్వరరావు, ఎన్టీపీఎస్, ఆర్మీ అధికారులు, పోలీస్ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

చెరుకు సాగుపై అవగాహన

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : బుచ్చయ్యపేట చెరకు కాటా పరిధిలో రైతులకు మంగళవారం చెరకు సాగు యాజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అనకాపల్లి చెరుకు పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త ఆదిలక్ష్మి మాట్లాడుతూ చెరకులో అధిక దిగుబడులను సాధించాలంటే ప్రతి ఐదారు సంవత్సరాలకు ఒకసారి విత్తనాన్ని మార్చాలన్నారు. సాలుకు సాలుకు ఎడమ ఉండడం ద్వారా అధిక దిగుబడిన సాధించవచ్చునని చెప్పారు. జంటసాలు పద్ధతిని వినియోగించాలని, తద్వారా విత్తన వినియోగం ఎకరాకు ఐదు టన్నుల నుండి మూడు టన్నులకు సరిపోతుందని తెలిపారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు కుమారి, సరిత, చంద్రశేఖర్, డిప్యూటీ కేన్ కమిషనర్ లోకేశ్వర్, సిడిఒ, కే రామం, ఫీల్డ్ మెన్ శ్రీనివాస్, మురళి హరిహరరావు, నాగేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

చట్టాలపై గురుకుల విద్యార్థినులకు అవగాహన

ప్రజాశక్తి-సబ్బవరం : స్థానిక దామోదరం సంజీవయ్య న్యాయ విశ్వ విద్యాలయంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.సూర్య ప్రకాశరావు ఆదేశాలతో వర్సిటీ 'సెంటర్ ఫర్ ఉమన్ అండ్ చైల్డ్ లా' ఆధ్వర్యాన మేగాద్రిగెడ్డ అంబేద్కర్ గురుకులం స్కూల్, జూనియర్ కాలేజీ విద్యార్థినులకు బాలల హక్కులు, చట్టాలు, మహిళా చట్టాలపై మంగళవారం అవగాహన కల్పించారు. 'తెలుసుకోండి లా' అనే శీర్షికన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అనేక రకాలైన హింసలకు గురి అవుతున్నారని, చట్టాల పట్ల సరైన అవగాహన లేక రక్షణ పొందలేకపోతున్నారని తెలిపారు. బాల్య వివాహాలు వలన జరిగే అనర్థాలను తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వం బాల్య వివాహ నిరోధక చట్టం 2006 రూపొందించి చిన్నారుల భవిష్యత్తు కాపాడే దిశగా అమలు చేస్తుందని తెలిపారు. దేశం ప్రధానంగా ఎదుర్కొంటున్న వరకట్నం సమస్య అని, 1961లో రూపొందించిన వరకట్న నిషేధ చట్టాన్ని ఉపయోగించి మహిళలు తమను తాము రక్షించు కావాలని సూచించారు. చట్టాలు సక్రమంగా అమలు చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఫర్ ఉమెన్ అండ్ చైల్డ్ ఫ్యాకల్టీ ఛైర్‌పర్సన్ ప్రొఫెసర్ ఎస్.విజయ లక్ష్మి, ఫ్యాకల్టీ మెంబర్ డాక్టర్ ఎన్.భాగ్యలక్ష్మి, విద్యార్థి విభాగం సభ్యులు, గురుకులం ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లా వర్సిటీ అధ్యాపకులు, విద్యార్థులు

నేటి విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి- కె.కోటపాడు

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు నిరసనగా, కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ నెల 8న రాష్ట్రక్మ్మి వ్యాప్త విద్యాసంస్థల బంద్‌కు సహకరించి జయప్రదం చేయాలని ప్రజాసంఘాల మండల కన్వీనర్ ఎర్ర దేవుడు, ఏపీ రైతు సంఘం జిల్లా కోశాధికారి గండి నాయన బాబులు పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలోని అన్ని విద్యాసంస్థలకు వెళ్లి యాజమాన్యాలను కలిసి వారు విజ్ఞప్తి చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేస్తున్నా, విభజన హామీల్లో భాగంగా కడపలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయకపోయినా రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం నోరు మెదపకపోవడం దుర్మార్గమన్నారు.



బంద్‌కు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

చోడవరం : విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్వీ నాయుడు మంగళవారం ఓ ప్రకటనలో కోరారు. ఎంతోమంది బలిదానంతో ఏర్పడిన విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను బిజెపి ప్రభుత్వం కారు చౌకగా ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు పూనుకుందని విమర్శించారు. దీనిని వ్యతిరేకిస్తూ అన్ని యువజన, విద్యార్థి సంఘాల పిలుపుమేరకు జరుగుతున్న విద్యా సంస్థల బంద్‌కు సహకరించాలని కోరారు.

సిఐటియు మద్దతు

అనకాపల్లి : ఈనెల 8న జరుగుతున్న విద్యా సంస్థల బంద్‌కు సిఐటియు అనకాపల్లి జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.శంకరరావు, జి.కోటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని వెయ్యి రోజులుగా ఉద్యోగులు కార్మికులు పోరాటాలు చేస్తున్నా కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేదని పేర్కొన్నారు. వేలాది మందికి ఉపాధి కల్పించే విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ చేస్తే ఉత్తరాంధ్ర నష్టపోతుందని తెలిపారు.

గిరిజన గ్రామాల్లో వీధి లైట్లు వేయాలి

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని వాలాబు పంచాయతీ పరిధి చివారు కోడాపల్లి, రామన్నపాలెం, పూలగరువు, ఇప్పగరువు, బుచ్చంపాలెం తదితర గిరిజన గ్రామాల్లో తక్షణమే వీధి లైట్లు వేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న మండల కార్యదర్శి బిటి.దొర మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆయా గ్రామాల్లో ఐదు నెలలుగా వీధి దీపాలు వెలగక గిరిజనులు కటిక చీకట్లో మగ్గి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలునాయుడు సొంత మండలంలోనే ఈ దుస్థితి నెలకొందన్నారు. వీధి దీపాలు వేయాలని దేవరాపల్లి ఎంపిడిఓ సిహెచ్ సుబ్బలక్ష్మికి ఈనెల 1వ తేదిన గిరిజనులతో కలిసి వినతిపత్రం సమర్పించినా కనీసం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. గిరిజనులంటే ఇంత నిర్లక్ష్యమా? అని ప్రశ్నించారు? చిన్నిపాటి సమస్యలు కూడా పరిష్కారం చేయలేని పాలకులకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

పంటల తెగుళ్లపై అవగాహన

ప్రజాశక్తి- కె.కోటపాడు : కొండెంపూడి కృషి విజ్ఞాన కేంద్రం, రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని ఎర్రకన్నపాలెంలో పంటలచ సోకిన తెగుళ్లపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన్ కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్.రాజ్‌కుమార్ మాట్లాడుతూ వరి పంటలో సుడిదోమ, వంగలో వెర్రి తెగులు గుర్తించడం జరిగిందని పేర్కొన్నారు. సుడి దోమ నివారణకు చెస్ 0.6 ఎంఎల్ లీటర్ నీటికి చొప్పున పిచికారీ చేయాలని, వంగలో వెర్రి తెగులు వచ్చిన మొక్కలను పీకి దూరంగా పడివేయాలని సూచించారు. శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.సత్తిబాబు మాట్లాడుతూ గ్రామంలో కూరగాయలు పండించే రైతులు ఎక్కువగా ఉన్నందున పొట్రేలలో నారు పెంపకంపై శిక్షణ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ సౌజన్య, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు తిరుమలరావు , రామచంద్రరావు, రైతులు పాల్గొన్నారు

రైలు ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి- అనకాపల్లి : అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తూ ట్రైన్ ప్రమాదంలో మృతి చెందిన ఎన్.గౌరీ శంకర్ కుటుంబానికి ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులు అందించిన ఒక రోజు వేతనం రూ.3,87,660 చెక్‌ను బాధితుని తల్లి అప్పలకొండకు తన కార్యాలయంలో జిల్లా ఎస్పీ కెవి.మురళీకృష్ణ చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.విజయ భాస్కర్, జిల్లా పోలీసు కార్యాలయ పరిపాలన అధికారి బి.శారద, సీనియర్ అసిస్టెంట్ డి.భవాని పాల్గొన్నారు.

సామాజిక సాధికార యాత్ర సభ ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో ఈ నెల 9న జరగనున్న సామాజిక సాధికార బస్సు యాత్ర సభ ఏర్పాట్లను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, అధికారులు, వైసిపి శ్రేణులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సభకు వైసిపి ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరు కాబోతున్నారని చెప్పారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు దంతులూరి దిలీప్ కుమార్, మందపాటి జానకిరామరాజు, గొర్లి సూరిబాబు, జాజుల రమేష్, పెద్దిశెట్టి గోవింద, ఆళ్ల నాగేశ్వరరావు, పలక రవి, డీఎస్పీ సుబ్బరాజు, సీఐ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా పేరుతో దగా

ప్రజాశక్తి- అనకాపల్లి : రాష్ట్రంలో జగన్ రెడ్డి నాలుగున్నర ఏళ్ల పాలనలో అన్నదాతలు తీవ్రసంక్షోభంలో కూరుకుపోయారని, పండించిన పంటకు గిట్టుబాటు ధరల లేవని, రైతు భరోసా, పంట నష్టపరిహారం, సున్నా వడ్డీ రుణాలు, ధాన్యము కొనుగోలు, రైతులకు యంత్ర పరికరాలు పంపిణీలో పూర్తిగా వైఫల్యం చెందారని టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు మండిపడ్డారు. స్థానిక పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతు భరోసాను రైతు దగాగా చేశారని, మోటార్లకు మీటర్లు పెడుతూ రైతుల మెడకు ఉరితాడు బిగిస్తున్నారని పేర్కొన్నారు. 3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి, 4000 వేల కోట్లతో ప్రకృతి విపత్తుల నిధి ఏర్పాటు చేస్తామని చెప్పి రైతాంగాన్ని మోసం దగా చేశారని విమర్శించారు. రాష్ట్రంలో సాగుదారులు 81లక్షల మంది ఉంటే కేవలం రైతు భరోసా 52.30 లక్షల మందికే ప్రభుత్వం సహాయం అందుతుందన్నారు. సమావేశంలో తెలుగు రైతు నాయకులు దాడి ముసలి నాయుడు, గొల్లవిల్లి శ్రీరామ్మూర్తి, ఉగ్గిని రమణమూర్తి, మల్ల వరాహ నరసింగరావు పాల్గొన్నారు.

ప్రజాసైన్స్ ఉద్యమాన్ని బలపరచాలి

జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి వర ప్రసాద్



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న విశ్వశాంతి స్కూల్ ప్రిన్సిపల్, జెవివి నేతలు

ప్రజాశక్తి- అనకాపల్లి

నానాటికీ మూఢనమ్మకాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజా సైన్సు ఉద్యమం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ఈ ఉద్యమాన్ని బలపరచాలని జన విజ్ఞాన వేదిక అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కొలగాని వరప్రసాద్ పిలుపునిచ్చారు. స్థానిక విశ్వశాంతి స్కూల్ ఆవరణలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్కూల్ ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ అధ్యక్షతన సైంటిఫిక్ టెంపర్‌మెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వర ప్రసాద్ మాట్లాడుతూ నవంబర్ 7 నుండి 2024 ఫిబ్రవరి 28వ తేదీ వరకు శాస్త్ర ప్రచార ఉద్యమంలో భాగంగా ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధి చెందిందని, విద్యా వైద్యం, వ్యవసాయం, పరిశ్రమలు రవాణా కమ్యూనికేషన్ తదితర అన్ని రంగాల్లో నేడు పెద్ద ఎత్తున పురోగతి చూస్తున్నామని తెలిపారు. దేశంలో చంద్రయాన్-3, గగన్యాన్ ఆదిత్య ఎల్1 లాంటి అంతరిక్ష పరిశోధనలో ప్రపంచ స్థాయి ప్రశంసలు అందుకోగా, అశాస్త్రీయ భావనలు, మూఢనమ్మకాలు, మతమౌఢ్యాలు కూడా పెరుగుతున్నాయని పేర్కొన్నారు. జీవశాస్త్రానికి పునాది వంటి డార్విన్ పరిణామవాదం సిలబస్ నుండి తొలగింపునకు గురవుతుందన్నారు. సైన్సు ప్రచార సారథులైన నరేంద్ర దబోల్కర్, పన్సారి, కుల్బుర్గి, గౌరీ లంకేష్ తదితరులను మతోన్మాదులు హతమార్చడంతో పాటు ప్రజాస్వామ్య లౌకిక పరిరక్షణకు పాటుపడే వారిపై దాడులు చేస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం కృషి చేస్తున్న జెవివి సైంటిఫిక్ టెంపర్ క్యాంపెయిన్‌కు పిలుపునిచ్చినట్లు చెప్పారు. ప్రిన్సిపాల్ విజయ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మూఢనమ్మకాలు, సాంఘిక దురాచారాలకు దూరంగా ఉంటూ శాస్త్రీయ అవగాహనతో పురోభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా కోశాధికారి బి.ఉమామహేశ్వరరావు, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు రామారావు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులకు ప్రణాళికలు సిద్ధం



మాట్లాడుతున్న ఎన్ఆర్ఇజిఎస్ డిప్యూటీ కమిషనర్ మల్లికార్జునరావు

ప్రజాశక్తి- సబ్బవరం

ఉపాధి హామీ పథకం పనులకు ప్రణాళికలు సిద్ధం చేయాలని డిప్యూటీ కమిషనర్ డివి మల్లికార్జున ఆదేశించారు. మండలంలోని నల్లరేగులపల్లి, నారపాడు పంచాయతీల్లో రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో మినీ పర్కులేషన్ టాంక్, ఫారంపాండ్, బౌండ్రి ట్రెంచ్ పనులు, కొండలను మంగళవారం ఆయన పరిశీలించారు. అనంతరం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉపాధి హామీ పథకం ద్వారా పనుల గుర్తింపు కోసం ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది చెరువు పనులు, కాలువ పనులు కాకుండా మిగతా పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. అనకాపల్లి, యలమంచిలి, చోడవరం, పెందుర్తి క్లస్టర్ల ఏపిడిలు మణికుమార్, శ్రీనివాస్ కుమార్, డి.శ్రీనివాస్, ఆంజనేయులు, సబ్బవరం, కె.కోటపాడు మండల ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఎంపీడీవో రమేష్ నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏపీఓలు మళ్ల శ్రీనివాసరావు, అప్పలరాజు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పరమేష్, రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

100 రోజులు పని కల్పించాలి

అనకాపల్లి : మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ ఎస్టీలకు కనీసం వంద రోజులు పని కల్పించాలని పథకం డిప్యూటీ కమిషనర్ మల్లికార్జున రావు ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉపాధి హామీ పథకంపై 2024- 25 ప్లానింగ్, కొత్త పనుల గుర్తింపు, లేబర్ బడ్జెట్‌పై సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది చెరువులు, ఛానల్ పూడికతీత పనులు తాత్కాలికంగా నిలిపివేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలో అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాల ఎపిఒలు, ఐసిలు, టెక్నికల్ అసిస్టెంట్లు, అనకాపల్లి, యలమంచిలి, మాడుగుల క్లస్టర్ల ఎపిడిలు జి.మణికుమార్, బి.శ్రీనివాస కుమార్, శ్రీనివాస్, అనకాపల్లి ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపిది సామాజిక విచ్ఛిన్న యాత్ర

ప్రజాశక్తి-అనకాపల్లి : వైసిపి చేపడుతున్నది సామాజిక సాధికార యాత్ర కాదని ఆదొక సామాజిక విచ్ఛిన్నకర యాత్ర అని జనసేన పార్టీ నాయకులు విమర్శించారు. స్థానిక సాయి లలిత ఫంక్షన్ హాల్లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అనకాపల్లిని కరువు జిల్లాగా ప్రకటించకుండ రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. అనకాపల్లికి ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తారో చెప్పకుండా ఎలా బస్సు యాత్ర చేస్తారని ప్రశ్నించారు. వైసిపి యాత్రను అడ్డుకుంటామన్నారు. కార్యక్రమ లో పార్టీ నాయకులు శ్రీరాందాస్ గోవింద్, దూలం గోపి, మళ్ళ శ్రీను, అప్పికొండ గణేష్, గంగుపాం జగదీశ్, తాకశి సత్యాందొర, కనుబుడ్డి నర్సింగరావు, సీత, ప్రసాద్, గణేష్, లక్ష్మణ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మునగపాకలో 'జగనన్నకు చెబుదాం'

ప్రజాశక్తి-అనకాపల్లి : ఈనెల 8న మునగపాకలో జిల్లా కలెక్టర్ జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వినతులు ఫిర్యాదులు స్వీకరిస్తారన్నారు. జాయింట్ కలెక్టర్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని, మునగపాక మండలం ప్రజలు తమ సమస్యలను, అభ్యర్థనలను తెలియజేయాలని కోరారు.

అన్ని సూపర్ ఫాస్ట్ రైళ్లు ఆపాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి రైల్వే స్టేషన్‌లో అన్ని రకాల సూపర్ ఫాస్ట్ రైళ్లు నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ సిద్ధార్ధ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రైల్వే స్టేషన్ వద్ద ప్లకార్డులతో నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం ఎంపీ డాక్టర్ బివి.సత్యవతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బల్ల నాగభూషణం మాట్లాడుతూ ఇప్పటికైనా రైల్వే అధికారులు, స్థానిక ఎంపీ బివి.సత్యవతి, మంత్రి గుడివాడ అమర్ నాథ్, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ ఈ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు పట్నాల కృష్ణ మోహన్, కొత్తూర్తి రామారావు, బాలరాజు పాల్గొన్నారు.

హత్యానేరం కేసులో నిందితునికి జీవిత ఖైదు

ప్రజాశక్తి-అనకాపల్లి : హత్యా నేరం కేసులో నిందితునికి జీవిత ఖైదుతో పాటు పదివేల రూపాయల జరిమానా విధిస్తూ అనకాపల్లి పదవ ఎడిజె కోర్టు మంగళవారం తీర్పునిచ్చింది. ఎస్పీ కార్యాలయం అందించిన వివరాలు ప్రకారం.... 2017 జూలై 16న గంగవరం పోర్టు కళాసి మేస్త్రి ముచ్చు సన్నిబాబు స్థానిక నూకాంబిక ఆలయంలో మొక్కు తీర్చుకోవడానికి వచ్చారు. ఆయన వద్ద కళాసీలుగా చేస్తున్న కడియం వరహాలు రాజు, బెహరా సంజీవరావు మద్యం సేవించి గొడవపడ్డారు. వరహాలురాజు అక్కడే వంట చేస్తున్న పొయ్యిలో నుంచి మేకులు ఉన్న కర్రతో సంజీవరావు తలపై మోదడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో కళాసీ మేస్త్రి సన్నిబాబు ఫిర్యాదు మేరకు అనకాపల్లి టౌన్ పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ విద్య సాగర్ దర్యాప్తు పూర్తి చేసి, నిందితుడిని అరెస్ట్ చేశారు. నిందితునికి శిక్షపడేలా చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ వద్దాది వెంకటరావు, సిబ్బందిని ఎస్పీ మురళీకృష్ణ అభినందించారు.

చెత్త బుట్టల పంపిణీ

ప్రజాశక్తి-చోడవరం : స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద పంచాయతీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ చేతుల మీదుగా చెత్త బుట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి వీటిని అందించి పారిశు ధ్యాన్ని మెరుగుపరచాలని కోరారు. తడి చెత్త పొడి చెత్త వేరు చేసే దాని ద్వారా పంచాయతీలు ఆదాయం పొందవచ్చునని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్‌డి శ్యామసుందర్, ఎంపిపి గాడి కాసు, ఈవోపీఆర్డి చైతన్య, వైస్ ఎంపీపీ బైన ఈశ్వరరావు కుమారి, సర్పంచులు నాగులపల్లి రాంబాబు, నాగబాబు, పంచాయితీ ఈవో నారాయణరావు పాల్గొన్నారు.

కేన్సర్ బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని అసకపల్లి పంచాయితీ శివారు ఎర్రవాని పాలెం గ్రామానికి కేన్సర్ బాధితురాలు కోన పైడికొండ కుటుంబానికి బంగారమ్మ తల్లి భక్త బృందం తరపున రూ.10,500 ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందించారు. గ్రామానికి కోన రాజుతో పైడికొండకు వివాహమై 7 సంవత్సరాలైంది. వీరికి 11 నెలల ఒక పాప ఉంది. తాపీమేస్త్రీ అయిన కోన రాజుకు ఇటీవల పనిచేస్తుండగా దెబ్బ తగిలి, కాలు సెప్టిక్ అయింది. దీంతో వైద్యం అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. అదే సమయంలో కోనరాజు భార్యకు వంట్లో బాగోలేదని హాస్పిటల్‌కి తీసుకెళ్లి చూపిస్తే నోటి కేన్సర్ వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ అయింది. దీంతో ఒకవైపు రాజు పనికి వెళ్లని పరిస్థితి, మరోవైపు భార్యకు బాగోకపోవడం, తల్లిదండ్రుల ప్రేమను అందుకోలేని ఆ పసిపాప ఉన్న పరిస్థితుల్లో వారిని ఆదుకోవడానికి బంగారమ్మ తల్లి భక్త బృందం ఆర్థిక సాయం అందించింది. వీరికి దాతలు సహాయం అందించాలని వారు కోరారు.

9న వాకపల్లిలో కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని వాకపల్లి గ్రామంలో సాయినాథ్ ఆలయం వద్ద ఈ నెల 9న శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి విశాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త మల్ల జగన్నాధరావు పార్వతి దంపతులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కంటి వైద్య శిబిరంతో పాటు జనరల్ వ్యాధులకు మందులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

'భవిష్యత్తుకు గ్యారెంటీ'పై ప్రచారం

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి పట్టణంలోని జివిఎంసి 83వ వార్డు మిరియాల కాలనీలో టిడిపి ఆ వార్డు ఇన్‌చార్జి బొడ్డపు ప్రసాద్ ఆధ్వర్యాన టీడీపీ కార్యకర్తలు బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీపై ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఇందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తే ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాగునీటి బోరు ప్రారంభం

ప్రజాశక్తి - బుచ్చయ్యపేట : బుచ్చయ్యపేట గంట వారి కల్లాల వద్ద జెడ్పిటిసి నిధులతో ఏర్పాటు చేసిన మంచినీటి బోరును జెడ్పిటిసి సభ్యులు దొండా రాంబాబు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు, పశువులకు మంచినీటి ఇబ్బంది లేకుండా ఈ బోరు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అనంతరం రైతులు దొండా రాంబాబును శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో కేపి అగ్రహారం సర్పంచు గోపిశెట్టి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ సుంకర సత్యనారాయణ, గొర్లె అప్పారావు, ఆకుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



జెడ్పిటిసి రాంబాబును సత్కరిస్తున్న రైతులు

'ఉపాధి' పనులతో గ్రామాభివృద్ధి



మాట్లాడుతున్న ఎపిఒ గంగునాయుడు

ప్రజాశక్తి -కోటవురట్ల: ఉపాధి హామీ పనులతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ఎపిఒ గంగు నాయుడు అన్నారు మంగళవారం అయినాం, కొడవటిపూడి లింగాపురం గ్రామాల్లో కొడవటిపూడి సర్పంచ్ అప్పారావు, లింగాపురం సర్పంచ్ గంగారత్నం ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు, ఈ సందర్భంగా ట్లాడుతూ కొడవటిపూడి గ్రామంలో రూ.కోటి 63 లక్షలతో పనులు గుర్తించగా 60వేల మందికి ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు, అదేవిధంగా లింగాపురం గ్రామంలో రూ.కోటి 30 లక్షలు పనులు గుర్తించగా 48 వేల మందికి ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు, ప్రధానంగా ఎస్ఎంసి ట్రెంచ్‌లు, సరిహద్దు కందకాల్లు, పంట కాలువలు, మట్టి రోడ్డు హార్టికల్చర్, ఇంకుడుగుంతలు, తదితర పనులు గుర్తించినట్లు తెలిపారు సోషల్ మ్యాప్, రిసోర్స్‌మ్యాప్, సీజన్ల మ్యాప్, ద్వారా పనులు గుర్తిస్తున్నట్లు వెల్లడించారు. ఆయా గ్రామ కార్యదర్శులు, పలు పార్టీల నాయకులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.


ఓటరు జాబితా సవరణలో బిఎల్ఒ నిర్లక్ష్యం



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-గొలుగొండ : మండలంలోన సిహెచ్. నాగాపురం గ్రామంలో మూడో నెంబర్ బూత్‌లో ఓటర్ జాబితా సవరణలో బిఎల్ఓ నిర్లక్ష్యం వహించారని స్థానిక తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచ్ కొలగాని రామారావు, బొప్పన ప్రసాదు ఆరోపించారు. ఈ సందర్భ మాట్లాడుతూ రెండు నెలల క్రితం ఓటర్ జాబితాలో కొత్త ఓట్లు చేర్పించాలని, అలాగే గ్రామంలో చనిపోయిన ఓట్లు తొలగించాలని బిఎల్ఒకు తెలియజేసినా, ఇప్పటివరకు చేర్పులు గాని, తొలగింపులు గాని చేయలేదని తెలిపారు. బిఎల్ఎఒ సత్యనారాయణను వివరణ అడగగా రెండు రోజుల్లో మార్పులు చేర్పులు తొలగింపులు పూర్తి చేస్తానని తెలిపారు. రెండు రోజుల్లో పూర్తి చేయని యెడల ఆర్‌డిఒ తహశీల్దార్‌కు ఫిర్యాదు చేస్తామని టిడిపి నేతలు వెల్లడించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, బూతు కన్వీనర్‌లు రామగణేష్, ఎన్.గణేష్, ఎస్.సత్తిబాబు, గంటల బుజ్జి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాపు సేన జిల్లా సహాయ కార్యదర్శిగా సురేష్



నియామకపత్రం అందుకుంటున్న సురేష్

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : మాజీ హోంమంత్రి చేగుండి హరిరామ జోగయ్య వ్యవస్థాపక అధ్యక్షులుగా ఉన్న కాపు సంక్షేమ సేన అనకాపల్లి జిల్లా సహాయ కార్యదర్శిగా నర్సీపట్నానికి చెందిన అల్లాడ సురేష్‌ను నియమించారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు నగిశెట్టి గంగబాబు సురేష్‌కు నియామకపత్రాన్ని అందజేశారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను అహర్నిశల శ్రమిస్తూ నర్సీపట్నం నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాలతో పాటుగా టౌన్‌లో ఉన్న నాయకులతో కలిసి కాపు సంక్షేమం కోసం పని చేస్తానన్నారు. తనకు ఈ బాధ్యతలు అప్పగించిన ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్ గుర్రాల శ్రీనివాస్, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు నగిశెట్టి గంగబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో నర్సీపట్నం నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ పూడి చక్రవర్తి, విప్పల కాళీవరప్రసాద్, మట్టా సూర్యనారాయణ, బంటు ప్రసాద్, అప్పన రాజేష్ పాల్గొన్నారు.

ప్రమాద బాధితులకు వైసిపి ఆర్థిక సాయం



ఆర్థికసాయం అందజేస్తున్న ఉపముఖ్యమంత్రి బూడి

ప్రజాశక్తి - మాడుగుల: సామాజిక సాధికార యాత్రలో పాల్గొని, తిరుగు ప్రయాణంలో ప్రమాదానికి గురై గాయపడిన వారికి వైసిపి పార్టీపరంగా మంగళవారం ఆర్థిక సహాయం అందించింది. మాడుగుల ఘాట్ రోడ్డులో ఈ నెల 2వ తేదీన జరిగిన సామాజిక సాధికార యాత్ర భారీ బహిరంగ సభ ముగిసిన అనంతరం ఇంటికి వెళ్తున్న సమయంలో వాహన ప్రమాదంలో అవురువాడ గ్రామ శివారు పెద గొరుగడ్డకు చెందిన కొప్పుల దేముడమ్మ, కిలంబోయిన రాజులమ్మ, బిడిజన లక్ష్మి గాయపడ్డారు. విషయం తెలుసుకున్న వెంటనే మంత్రి ముత్యాలనాయుడు స్పందించి హుటాహుటిన వైజాగ్ ఆసుపత్రిలో చికిత్స చేయించారు. ఘటన సంబంధించిన వివరాలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తెలుపగా ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున ప్రమాద పరిహారాన్ని మంజూరు చేయనున్నట్లు తెలిపారు. వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి స్పందించి పార్టీ తరఫున ఒక్కొకరికీ రూ.లక్ష నగదును విడుదల చేశారు. ఆ నగదును మాడుగులలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు బాధిత కుటుంబ సభ్యులకు ఆందజేశారు. ఈ సందర్భంగా మంత్రి బూడి మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడంలో వైసీపీ ప్రభుత్వం ముందుంటుందని అన్నారుజ కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షులు తాళ్లపురెడ్డి రాజారాం, బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, దేవరాపల్లి జడ్పీటీసీ కర్రీ సత్యం, ఎంపీపీ రామధర్మజ, సర్పంచ్ కళావతి, ఉప సర్పంచ్ శ్రీనాధు శ్రీనివాస్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

కరువు పీడిత రైతులను ఆదుకోవాలి



ఎండిపోయిన పైర్లను పరిశీలిస్తున్న సిపిఐ నేతలు

ప్రజాశక్తి -కొత్తకోట/ రావికమతం : పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు రైతు భరోసా పథకంతో పాటు పంట రుణమాఫీ ప్రకటించాలని సిపిఐ అనకాపల్లి జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రావికమతం మండలంలోని మేడివాడ, దిడ్డి, బాదనపాడు గ్రామాల రైతులతో కలసి నష్టపోయిన వరి, ఇతర పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా బాలేపల్లి మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురవక పంట నష్టం వాటిల్లిన రైతులను తక్షణమే గుర్తించాలన్నారు. రాష్ట్రంలో 17 జిల్లాల్లోనూ 470 మండలాల రైతులు కరువుతో విలవిలలాడుతుంటే ఓ పక్క ప్రభుత్వ యంత్రాంగం సాధికారిక బస్సు యాత్ర పేరుతో సంబరాలు జరుపుకోవడం విడ్డూరమని దుయ్యబట్టారు.

అనకాపల్లి జిల్లాలో అన్ని మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని, రైతుల ఖరీఫ్ రుణాలను రద్దుచేసి కొత్త రుణాలు మంజూరు చేయాలన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేలు చొప్పున నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అప్పుల పాలైన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మాకిరెడ్డి రామనాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు జి. గురు బాబు, మండల కార్యదర్శి జోగిరాజు, మండల సమితి సభ్యులు సేనాపతి శ్రీను, నవరా శ్రీను, అర్జున, రైతులు నిమ్మకాయల వెంకి నాయుడు, గొర్రె కష్ణ నాయుడు, శ్రీను చిన్న బాబు పాల్గొన్నారు.

రోలుగుంటను కరువు మండలంగా ప్రకటించాలి



రైతులతో మాట్లాడుతున్న పివిఎస్ఎన్.రాజు

ప్రజాశక్తి-రోలుగుంట :రోలుగుంటను కరువు మండలంగా ప్రకటించాలని జనసేన చోడవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పివిఎస్ఎన్.రాజు డిమాండ్ చేశారు. వర్షాభావం వలన తీవ్ర కరువుఛాయలు నెలకొన్న రోలుగుంట మండలం కొంతలం, కంచుగుమ్మల, భోగాపురం, అడ్డసారం గ్రామముల వ్యవసాయ భూములను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి కష్టాలను తెలుసుకొన్నారు. అనంతరం మాట్లాడుతూ ఈ ప్రాంతంలో చాల వరకు భూములు వర్షాభావం వలన బీటలు వారిపోయి వరి పంట పాడైపోయిందన్నారు. 2018 తర్వాత మళ్లీ రాష్ట్రంలో కరవుఛాయలు అలముకున్నాయన్నారు. నిబంధనల ప్రకారం ఆక్టోబర్ ఆఖరు నాటికి వర్షాభావం ఏర్పడిన ప్రాంతాలను కరవు మండలాలుగా ప్రకటించి, సహాయక చర్యలు చేపట్టాల్సిన ప్రభుత్వం బాధితులను ఆదుకోవడంలో విఫలమైందన్నారు. రాష్ట్రంలో కరవు సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం అరకొరగా కరవు మండలాలను గుర్తించి చేతులు దులుపుకోవడం దారుణమన్నారు. మండలం లో పంట నష్టపోయిన రైతులకు సత్వరమే నష్ట పరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. మండల పార్టీ అధ్యక్షులు బలిజ మహారాజు, పరవాడ దొరబాబు, సోమిరెడ్డి బాబ్జి, కేసరపూడి శివాజీ, గాలి బాల రాజు, జగ్గునాయుడు, లాలం నరసింగరావు, వజ్రపు రమేష్, టోకూరు కృష్ణ, వెంకటేష్ పాల్గొన్నారు.

9 నుంచి 'ఎపికి జగన్ ఎందుకు కావాలి'

ప్రజాశక్తి-గొలుగొండ : మండలంలోని చీడిగుమ్మలలో ఈనెల 9 నుంచి ఎపికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైసిపి మండల అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ తెలిపారు. ఈ నెల 9, 10 తేదీల్లో చీడిగుమ్మల, 14న పప్పుశెట్టిపాలెం, 15న జోగంపేట, 16న గొలుగొండ, 17న కొత్త మల్లంపేట, 20న చోద్యం, 21న లింగంపేట, 22, 23 తేదీల్లో ఏఎల్ పురంలో నిర్వహిస్తామన్నారు. ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

మహిళ అదృశ్యం



పూడి లక్ష్మీ

ప్రజాశక్తి- రోలుగుంట : మండలంలో ఒడ్డిప గ్రామానికి చెందిన పెదపూడి లక్ష్మి అనే మహిళ కనబడుటలేదని ఆమె తల్లి తొమ్మంద్రు ఎల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు. పూడి లక్ష్మీకి రావికమతం మండలం జెడ్.కొత్త పట్నానికి చెందిన పెదపూడి అడవిరాజుతో పాతికేళ్ల క్రితం పెళ్లి అయిందని, వీరిద్దరికి పదేళ్ల కుమార్తె ఉందన్నారు. లక్ష్మీకి మానసికంగా ఆరోగ్యం బాగోలేదని 1న జెడ్.కొత్తపట్నం నుండి ఒడ్డిప గ్రామం అమ్మగారి ఇంటికి వచ్చింది. సోమవారం నర్సీపట్నం హాస్పటల్‌కు ఆటోలో వెళ్లి, తిరిగి ఇంటికి రాలేదని, ఫిర్యాదులో పేర్కొంది.అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



ఎమ్మెల్యే గణేష్‌ను అభినందిస్తున్న భవన యాజమానులు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్ :నర్సీపట్నం వెంకటేశ్వర స్వామి గుడి నుంచి కొత్తవీధి మీదుగా పెదబొడ్డేపల్లి రోడ్డు విస్తరణ 30 అడుగులు చేయాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ నిర్ణయం తీసుకోవడం భవన యాజమానులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు విస్తరణకు ముందుకు వచ్చిన వ్యాపారులకు ధన్యవాదాలు తెలిపారు.

'భవిష్యత్ గ్యారెంటీ' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -యస్ రాయవరం :మండలంలో కోతపోలవరం గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు నల్లపరాజు వెంకటరాజు నివాసం వద్ద మంగళవారం రాత్రి 'బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ' పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో గుడివాడ, కొత్తపోలవరం, కొత్త రేవుపోలవరం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

దిశ యాప్‌పై అవగాహన

ప్రజాశక్తి-గొలుగొండ : మండలంలోని కేడిపేట పోలీసులు మంగళవారం దిశ యాప్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలకు దిశ యాప్‌పై అవగాహన కల్పించి స్మార్ట్ ఫోన్లలో ఈ యాప్‌ను డౌన్ లోడ్ చేయించారు. దిశ యాప్ వల్ల మహిళలు ఆపదలో ఉన్నప్పుడు తక్షణమే పోలీసు సాయం అందే అవకాశం ఉంటుందని, కావున అందరూ దిశ యాప్‌ను లోడ్ చేసుకోవాలని సూచించారు.

వహీదా రెహ్మాన్‌కు అభినందనలు

ప్రజాశక్తి-సీతమ్మధార : దాదా సాహెబ్ ఫాల్కే జీవిత సాఫల్య పురస్కారం అందుకున్న ప్రముఖ చలనచిత్ర నటి వహీదా రెహ్మాన్‌కు వైజాగ్ ఫిల్మ్ సొసైటీ కార్యదర్శి నరవ ప్రకాశరావు అభినందనలు తెలిపారు మంగళవారం పౌర గ్రంథాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి కేక్ కట్‌చేశారు. ఈ సందర్భంగా ప్రకాశరావు మాట్లాడుతూ, దక్షిణాది నుంచి బాలీవుడ్‌కు వెళ్లి అందం కంటే అభినయంతో నాటితరం ప్రేక్షకుల్లో గుర్తింపు పొందిన వహీదాకు విశాఖతో అనుబంధం ఉందని తెలిపారు. ఆమె తండ్రి మునిసిపల్ కమిషనర్‌గా ఇక్కడ పనిచేశారని గుర్తుచేశారు. ఆ సమయంలో వహీదా సెయింట్ జోసెఫ్ కాన్వెంట్‌లో చదువుకున్నట్లు తెలిపారు. ఆమె నటనకు మూలాలు విశాఖలోనే ఏర్పడ్డాయని పేర్కొన్నారు. తెలుగులో మొదట నటించిన తరువాత బాలీవుడ్‌లో ప్యాసా హిందీ చిత్రం ద్వారా తిరుగు లేని నటిగా గుర్తింపు పొందారన్నారు. ఇప్పటికే పద్మశ్రీ, పద్మభూషణ్, 2006లో ఎన్టీఆర్ పురస్కారాలు అందుకున్న వహీదా తాజాగా ఫాల్కే అవార్డుతో నటిగా ఎవరికీ అందనంత ఎత్తుకు చేరారని కొనియాడారు. ఈ సందర్భంగా ఆమెపై రూపొందించిన డాక్యుమెంటరీ ఫిల్మ్‌ను ప్రదర్శించారు. ఈ సమావేశంలో చిన్నారావు, డాక్టర్ బాబ్జీ, శ్రీమన్నారాయణ, ఉషారాణి, హుస్సేన్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

కేన్సర్‌పై అవగాహన ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న వైద్యాధికారి, సిబ్బంది, విద్యార్థులు

ప్రజాశక్తి- యస్ రాయవరం : జాతీయ కేన్సర్ దినోత్సవం సందర్భంగా మండలంలో సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద డాక్టర్ ఎస్ఎస్‌వి శక్తిప్రియ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మంగళవారం ఈ సందర్భంగా డాక్టర్ శక్తి ప్రియ మాట్లాడుతూ బిడ్డకు తల్లిపాలు అందించడం తద్వారా మహిళలు రొమ్ము కేన్సర్ బారిన పడకుండా ఉండొచ్చునన్నారు. పొగాకు ఉత్పత్తులు వాడటం వలన నోటి, ఊపిరితిత్తులు, గర్భసంచి కేన్సర్ వచ్చే ప్రమాదం ఉందన్నారు. మద్యం తాగడం వల్ల కాలేయం, పేగుకేన్సర్ వచ్చే అవకాశంఉందన్నారు.ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు దురలవాట్లకు దూరంగా ఉండటం, మంచి ఆరోగ్యపు అలవాట్లు చేసుకోవడం ద్వారా కేన్సర్ బారిన పడకుండాఉండవచ్చునని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి టి నాగేశ్వరరావు, పిహెచ్ఎన్ఎం రత్నాసఖి, హెల్త్ సూపర్‌వైజర్ ఎస్ఎస్‌వి ప్రకాష్, హెల్త్ విజిటర్ ఎస్ సూర్యకుమారి, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ క్లినిక్ క్లస్టర్ పర్యవేక్షకులు పిఎన్‌విఎస్ ప్రసాద్, సిహెచ్‌ఒలు సచివాలయ హెల్త్ సెక్రెటరీలు ఆశాలు ర్యాలీలో పాల్గొన్నారు.

జాతీయ చిత్రకళా పోటీల్లో ప్రతిభ



ఎంపికైన ఉద్దండపురం విద్యార్థులతో ఉపాధ్యాయులు

ప్రజాశక్తి -నక్కపల్లి : జాతీయ చిత్రకళా పోటీలకు మండలంలోని ఉద్దండపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికయినట్లు హెచ్ఎం డి.సత్యారావు తెలిపారు. మంగళవారం పాఠశాల ఆవరణలో విజేతలకు ప్రశంసాపత్రాలు, మెడల్స్ ,జ్ఞాపికలను అందజేశారు. పాఠశాలలో పోటీలను నిర్వహించి జాతీయ స్థాయి పోటీలకు పంపగా నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారన్నారు.. వీరితో పాటు పోటీలలో పాల్గొన్న పది మందికి పార్టిసిపేషన్ సర్టిఫికేట్‌లు అందజేశారు. నలుగురు విద్యార్థులను పాఠశాల చైర్మన్ వెలమశెట్టి శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. హెచ్ఎంను సత్కరించారు . అందరూ చదువుతోపాటు కళలను కూడా నేర్చుకుంటే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు.

11న ఎంఆర్‌పిఎస్ చలో హైదరాబాద్



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న శ్రీనివాసరావు, ఎంఆర్‌పిఎస్ నేతలు

ప్రజాశక్తి - చీడికాడ :ఎస్‌సిల ఎబిసిడి వర్గీకరణ సాధనకు ఈనెల 11న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాదిగ ఉద్యోగుల సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మార్త శ్రీనివాసరావు కోరారు. మంగళవారం మండలంలోని తురువోలు గ్రామంలో కలిగొట్ల వెంకట్రావు ఆధ్వర్యంలో ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మార్త శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ నెల 11న ప్రధాని మోడీ హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో ఎస్‌సిల వర్గీకరణపై అదే రోజు జరపతలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు కలిగొట్ల వెంకట్రావు, కుందరు రాజు, సిహెచ్ .సూర్యనారాయణ, రావాడ పైడియ, కణితి చిన ముత్యాలు, డప్పు కళాకారులు పాల్గొన్నారు

పరిశ్రమల భద్రతపై అవగాహన కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ జయరాం

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్ : ప్రజల్లో పరిశ్రమల భద్రతపై విస్తృత అవగాహన కల్పించాలని ఆర్‌డిఒ హెచ్‌వి.జయరాం సూచించారు మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలోకర్మాగారాల తనిఖీ శాఖ ఆధ్వర్యంలో లోకల్ క్రైసిస్ గ్రూప్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ పరిశ్రమల్లో క్షేత్రస్థాయి లోపాలు అధిగమించాలని సూచించారు. భద్రతా చర్యలు తీసుకొని ప్రగతిపథంలో పయనించాలని కోరారు. పరిశ్రమలను ప్రజలతో అనుసంధానం చేసి ప్రమాదాలపై ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. మాక్‌డ్రిల్ తరచూ నిర్వహించాలని, పర్యావరణ పరిరక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిశ్రమల నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి పరిష్కార మార్గాలు చూపుతామన్నారు. అనకాపల్లి జిల్లాలో మరిన్ని పరిశ్రమలు ఏర్పాటు అయితే ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పరిశ్రమల నిర్వాహకులు ముందుకు సాగాలన్నారు. ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ పైడి చిన్నారావు మాట్లాడుతూ లోకల్ క్రైసిస్ గ్రూప్ సమావేశం నిర్వహించడం ద్వారా స్థానిక పరిశ్రమలను, వాటిలో అమలవుతున్న భద్రతా చర్యలు చర్చించడం ద్వారా పరిశ్రమల్లో ప్రమాదాల నివారణ మార్గాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు చర్చించామన్నారు. ప్రభుత్వ సూచనల మేరకు, ఈ సమావేశం ప్రతి మూడు నెలలకు ఒక సారి నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా పలు పరిశ్రమలు భద్రతా చర్యలపై ప్రత్యేక పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించాయి. సమావేశంలో లోకల్ క్రైసిస్ గ్రూప్ సభ్యులు, నర్సీపట్నం తహశీల్దార్ అన్నాజీరావు, ఫైర్, పోలీసు సిబ్బంది, కేశవరం సర్పంచ్ గోవింద్ ,పరిశ్రమల అధికారులు పాల్గొన్నారు.

లోపభూయిష్టంగా ఓటర్ల వెరిఫికేషన్



ఇఆర్‌ఒతో మాట్లాడుతున్న అనిత

ప్రజాశక్తి -నక్కపల్లి: పాయకరావుపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఓటర్ల వెరిఫికేషన్ ప్రక్రియంతా లోపయిష్టంగా జరిగిందని, చాలా మంది బిఎల్‌ఒలకు అవగాహన లేకపోవడం వల్ల పాత ఓటర్ల జాబితాలను జెరాక్సు తీసేశారని మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత ఆరోపించారు. మంగళవారం మధ్యాహ్నం నియోజకవర్గం ఎలక్టోరల్ రిటర్నింగ్ అధికారిణి కేవీ రామలక్ష్మి నక్కపల్లి తహసీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు .ఈ సమావేశంలో పలు సమస్యలపై ఫిర్యాదు చేశారు. ఒక కుటుంబానికి చెందిన ఓట్లన్నీ ఒకే బూత్‌లో లేవని, ఎవరి ఓట్లు ఏ బూత్‌లో వున్నాయో తెలియడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. చాలా చోట్ల మరణించిన వారి ఓట్లను తొలగించలేదన్నారు. టిడిపి నాయకుల ఓట్లను మాత్రమే తొలగించారన్నారు. నియోజకవర్గంలో ఓటర్ల వెరిఫికేషన్ మరలా చేపట్టాలని, లేని పక్షంలో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. టీడీపీ నాయకులు వెంకటేశ్, అబద్దం, చిట్టిబాబు, కొప్పిశెట్టి కొండబాబు జానకి శ్రీను పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరిహారం



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే గణేష్

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్ : నర్సీపట్నం మున్సిపాలిటీ 28వ వార్డు, అయ్యన్నకాలనీకి చెందిన కొమ్మోజు వీరబాబు, లక్ష్మి దంపతుల పెద్ద కుమారుడైన కొమ్మోజు రేవంత్ స్థానిక తురకబడిలో పదో తరగతి చదువుతూ జాతీయ స్థాయిలో కబడ్డీ క్రీడలో రాణిస్తున్నాడు. జాతీయ స్థాయి కబడ్డీ క్రీడలలో రాణిస్తున్న సమయంలో ఈ ఏడాది జనవరి 29న రేవుపోలవరం బీచ్‌లో స్నానానికి వెళ్లి గల్లంతై, మరుసటిరోజున తూర్పుగోదావరి జిల్లా తొండంగి వద్ద నిర్జీవమై కనిపించాడు. ఎదుగుతున్న కుమారుడు చనిపోవడం ఆ తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగిల్చింది. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర గణేష్‌ని విన్నవించగా ఎమ్మెల్యే చొరవతో రూ.3లక్షలు పరిహారం మంజూరు చేయించారు.

మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధిత తల్లిదండ్రులకు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, నర్సీపట్నం పట్టణ అధ్యక్షులు ఏకా శివ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మళ్ల గణేష్, జగనన్న సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, నాయకులు పాల్గొన్నారు.

హెటిరో యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

కోర్టు ధిక్కరణ, నిబంధనల ఉల్లంఘనపై ఎఎస్‌పికి మత్స్యకారులు, సిపిఎం నేతల ఫిర్యాదు



ఎఎస్‌పికి ఫిర్యాదు చేస్తున్న సిపిఎం నేత అప్పలరాజు, మత్స్యకారులు

ప్రజాశక్తి- నక్కపల్లి : జాతీయ హరిత ట్రిబ్యునల్ కోర్టులో కేసు విచారణలో ఉంటుండగా కొత్తగా పైపులైను వేస్తున్న హెటిరో డ్రగ్స్ కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అప్పలరాజు, మత్స్యకారులు డిమాండ్ చేశారు. మంగళవారం ఎఎస్‌పి ఆదిరాజ్ సింగ్‌కు ఫిర్యాదు చేసారు. హెటిరో డ్రగ్స్ మందుల కంపెనీలో వాడే వ్యర్థ రసాయన జలాలను సముద్రంలోకి వదలడానికి పాత పైపులైను ఉంటుండగా, మరలా కొత్తగా రెండవ పైపులైను పనులను ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ భూములలో 2021 సెప్టెంబర్‌లో ప్రారంభించిందన్నారు. పాతపైపులైన్‌తో నానా ఇబ్బందులు పడుతున్న స్థానికులు,మత్స్యకారులు కొత్త పైపులైన్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ 2021 డిసెంబర్ 1 నుంచి 700 రోజులుగా మహాశాంతి ధర్నా చేపడుతున్నారన్నారు. మరోవైపు పైప్‌లైన్ వ్యతిరేకిస్తూ మత్స్యకారులు జాతీయ హరిత ట్రిబ్యునల్ వేసిన కేసు ప్రస్తుతం విచారణలో ఉందన్నారు.

జాతీయ హరిత ట్రిబ్యుల్ నియమించిన అత్యున్నత కమిటీ గతేడాది మార్చి 29, 30 తేదీల్లో హెటిరో డ్రగ్స్ కంపెనీ ,పరిసర ప్రాంతాల్లో పర్యటించి ప్రభావిత మత్స్యకారులతో మాట్లాడి విచారించి 2006 హెటిరో కంపెనీ ఉత్పత్తులు ప్రారంభించిన నాటి నుంచి ఏ విధమైన పర్యావరణ ఉల్లంఘనలకు పాల్పడిందో ఎత్తిచూపిందన్నారు. హెటిరో యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా రూ.6.94కోట్ల అపరాధ రుసుం విధించిందన్నారు.

ఇదిలా ఉండగా, కంపెనీ యాజమాన్యం రాజకీయ, ఆర్థిక పలుకుబడితో 2023 జనవరి 11న సిఆరెడ్, కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ నుంచి పైపులైను వేసుకోవడానికి అనుమతులు తెచ్చుకోగా, దీనిపై ఈ ఏడాది ఫిబ్రవరి 16న పిటిషన్ వేశామన్నారు. ప్రస్తుతం అది కూడా విచారణలో ఉండగా, హెటిరో డ్రగ్స్ యాజమాన్యం మత్స్యకారులను భయభ్రాంతులకు గురిచేస్తూ, పోలీసులను మోహరించి సోమవారం నుంచి కొత్తపైపులైన్ పనులు చేపట్టడం దుర్మార్గమన్నారు. అటవీ, రెవెన్యూ భూముల్లో పైపులైన్‌కు అనుమతులు లేకుండా,కోర్టులను, చట్టాలను ఉల్లంఘించి పైపులైను వేస్తున్న హెటిరో యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు.

హెటిరో పైపులైన్ భూముల పరిశీలన



భూములను పరిశీలిస్తున్న ఆర్‌డిఒ జయరాం

హెటిరో డ్రగ్స్ కంపెనీ కొత్తగా ఏర్పాటుచేస్తున్న పైప్ లైన్‌కు సంబంధించిన భూములను ఆర్‌డిఒ జయరాం, పలు శాఖల అధికారులు మంగళవారం పరిశీలించారు .ప్రభుత్వ, అటవీశాఖ భూముల్లో కొత్త పైపులైన్ ఏర్పాటుపై సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మత్స్యకారులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో పరిశీలన చేపట్టిన అధికారులు, సంబంధిత రికార్డులను తనిఖీ చేశారు .ఈ సందర్భంగా తహసిల్దార్ అంబేద్కర్ మాట్లాడుతూ భూరికార్డులను పరిశీలించిన తర్వాత హెటిరో కంపెనీ సొంత భూముల్లో మాత్రమే కొత్త పైపులైను వేస్తున్నట్లు గుర్తించామన్నారు.గతంలో వేసిన పైప్ లైన్ స్థలంలో ఇప్పుడు కొత్త పైపులైన్ ఏర్పాటు చేయలేదని స్పష్టం చేశారు .

అడ్డగోలుగా పైపులైన్ : మాజీ ఎమ్మెల్యే అనిత



మాట్లాడుతున్న అనిత

హెటిరో కంపెనీ ఎటువంటి అనుమతులు లేకుండా అడ్డగోలుగా కొత్త పైపులైన్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత ఆరోపించారు .నక్కపల్లి తాసిల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం విలేకరులతో మాట్లాడారు మత్స్యకారులు 700 రోజులుగా ధర్నా చేస్తుంటే, కంపెనీ యాజమాన్యం వారిని మభ్యపెట్టి, పోలీసు బలగాలు మోహరించి, పైప్‌లైన్ పనులు చేపడుతోందన్నారు . కొత్త పైపులు ఏర్పాటుతో రాజయ్యపేటతో పాటు చుట్టుపక్కల గ్రామాలు మత్స్యకారులు ఉపాధి కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్,నాయకులు కొండబాబు ,పెంకుల రాజు పాల్గొన్నారు .